THE ANDHRA PATRIKA MADRAS.

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం : సిందూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల పోస్టు బాక్సు 212, మద్రాసు-1

ఆంధ్రపత్రిక

ఆంధ్ర గ్రంథమాల పుస్తకములు
శ్రీ భగవద్గీత—కా॥ నాగేశ్వరరావుగారు 4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కా॥ నాగేశ్వరరావుగారు 2—0—0
పండితారాధ్య చరిత్ర—పా॥ పోమబాధుడు 5—0—0
సుభాషితరత్నము (ఉద్యోగపర్వం) 1—0—0
ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము
(రైల్వే పార్సలుగా పంపవలసినవో దగ్గర రైల్వేస్టేషను తెలియవలయును.)
మా నేజరు, ఆంధ్ర గ్రంథమాల

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 37 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 8-5-1952 వెల 1 అణా హాలి 0-1 2.

ప్రతిపక్షసభ్యుల హక్కుల రక్షణలో భయమనవసరమని రాజాజీ

13-వ రిపబ్లిక్ అధ్యక్షుని పదవీస్వీకారోత్సవం

ఆ రోజునే కేంద్ర మంత్రివర్గ రాజీనామా

న్యూఢిల్లీ, మే 6 అఖండసంఖ్యాబలంతో తిరిగి భారత రిపబ్లిక్ అధ్యక్షుపదవికి నేడు ఎన్నికయిన డా॥ రాజేంద్రప్రసాద్ ఈ నెల 13 వ తేదీ ఉదయం 8-30 గంటలకు పదవీస్వీకార సమారంభం చేస్తారు ఈ కార్యక్రమం పార్లమెంటు భవనంలోని మధ్య హాలులో జరుగుతుంది

ఇక్కడే భారత రాజ్యాంగ పరిషత్తు నూతన రాజ్యాంగాన్ని ఆమోదించింది

రాష్ట్రపతి భవనంనుంచి రాజలాంఛనాలతో ఈ రథం రాజేన్‌బాబు పార్లమెంటు భవనానికి వస్తారు

నేడు రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికల ఫలితాన్ని ప్రకటించిన కొద్దిసేపటికే ప్రధాని నెహ్రూ రాజేన్‌బాబుకు అభినందించారు బీహార్ గవర్నర్ ఆచార్య, అస్సాం ముఖ్యమంత్రి మేధీ మొదలైనవారు అభినందన సందేశాలు పంపించారు

కేంద్ర మంత్రివర్గ రాజీనామా

భారత ప్రధానిని నియమించిన రాష్ట్రపతి మారిపోతున్నందువల్ల (వ్యక్తిగతంగా కాకపోయినప్పటికీ) కేంద్ర మంత్రివర్గం, 18 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వాధ్యక్షునకు తన రాజీనామాను సమర్పిస్తుంది. ఆ వెంటనే నూతన రాష్ట్రపతి హోదాలో రాజేన్‌బాబు పండిత నెహ్రూను కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందని కోరుతారు ఆ రోజు సాయంత్రమే కొత్త మంత్రివర్గం పదవీస్వీకార సమారంభం చేస్తుంది

అధ్యక్షుపదవి ఎన్నికలలో వివిధ రాష్ట్రాలలోనూ రాజేన్‌బాబుకూ, ప్రొ॥ కె టి షాకి వచ్చిన వోట్ల వివరాలు తుదిసున ఇవ్వబడ్డవి వీటిలో మొదటి సంఖ్య రాజేన్‌బాబు వోట్లనూ, రెండవసంఖ్య ప్రొ॥ షా వోట్లనూ తెలియజేస్తవి,

అస్సాం 82 6, బీహార్ 229 18, బొంబాయి 226-24, మధ్యప్రదేశ్ 137 4, మద్రాసు 197-141, ఒరిస్సా 68 46, పంజాబ్ 100 17, ఉత్తర ప్రదేశ్ 370-17, పశ్చిమ బెంగాల్ 149 47, హైదరాబాదు 96-48, కాశ్మీరు 62 0, మధ్యభారత్ 75 8, మైసూరు 78 13, వింధ్యా 26 26, రాజస్థాన్ 93 6, సౌరాష్ట్ర 48 3, తిరువాన్కూర్ కొచిన్ 55-36, అజ్మీర్ 19 5, భోపాల్ 28-0, కూర్గు 22 0, ఢిల్లీ 40 8, హిమాచల ప్రదేశ్ 30 8, వింధ్యప్రదేశ్ 41-13 అన్నారు

పంజాబు అసెంబ్లీ సభ్యుల నిష్క్రమణ

గవర్నర్ ప్రసంగ సమయంలో ప్రదర్శనం

సిమ్లా, మే 6: పంజాబు అసెంబ్లీ కోలంలో ఉదయ కాలపథల పెంబర్ల సమావేశమయిన ఉపన్యసించుటకు పంజాబు గవర్నరు ప్రసంగించబోవుచుండగా, కాంగ్రెసేతరపక్షాలవారు 81 మంది సభా మందిరంలోనుంచి వెడలి పోయిరి

కమ్యూనిస్టులు ఒక ప్రకటన చేశారు- ఇదివరకు బ్రిటిష్ గవర్నరు కాంటుకుథ కిత్యగ జైయుండివటియు ప్రజాశయ ప్రతికూలమైనటియూ ప్రస్తుతపంజాబు గవర్నరుతిరిగి పంజాబు గవర్నరుగా నియమించినందుకు అధికారిగా నియమించినందుకు ఇక్కడ పనిచేయుచున్నవారు వెళ్లిపోవడమైనది

37 మంది కాంగ్రెస్ యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేశారు సైన్యంలో మనుష్యులను చేర్చుకోవడంలో పిక్కలయెడల అభిమానం చూపుటలేదు పంజాబీ భాషకు రాష్ట్రములో కలుగజేయు బలమేంత ప్రాధాన్యత కలుగజేయడం లేదు కొండెపిశుకుకు జీతపోషాధులను మంత్రివరంలో హిందువులకు సిక్కులకు సూచిత సంఖ్యావర్గము కలుగజేయలేదు

ఆవాపకులను కల్పించుటకు ప్రభుత్వ మొక పిరభోధనమును అవలంబించుట లేదు

కమ్యూనిస్టులతోను అకాలీలతోను కలసి జమీందారులేగాక మెజారిటీగూడా పథలోనుంచి లేచిపోయి నారు ఆ కారణంచేత యిట్టి ప్రభుత్వ విధానమును ఉద్ఘాటించుట కొత్త గవర్నరుగా చేయబోయెడి ఉపన్యాసమును అధిక్షేపిస్తూ సభనుండి వెడలిపోవడమైనది

వింధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

సోషలిస్టుల నిష్క్రమణ

రీవా, మే 6: జమీందార్లు పాంతిక మతపక్షీయులు ఉంటున్న రైతులతో లగించుటకొరకై అనుట జరుపవలసిన చర్యలగూర్చి ఒక చట్టము వింధ్యప్రదేశ్ అసెంబ్లీలో చర్చింపబడుచున్నది దీనిలోని కొన్ని నిబంధనలకు సోషలిస్టుమెంబర్లు ప్రతిపాదించిన కొన్ని సవరణలు నిరాకరించినందుకై సభలోని సోషలిస్టుసభ్యులు సభలోనుంచి లేచిపోయి నారు ప్రభుత్వము అవలంబించిన మొండి పటుదల మూలంగా సభలోనుంచి లేచిపోయినామని సభలోని సోషలిస్టుపక్షీయుడు జగదీశ్ చంద్రజోషీ గారు అన్నారు

కొత్త పార్లమెంటు ఎదుట సోషలిస్టుల సత్యాగ్రహం

న్యూఢిల్లీ, మే 6 మే 13 వ తేదీన కొత్త పార్లమెంటు లోని సమావేశం జరిపేటప్పుడు, ఆహారపబ్లిడీలను కేంద్రం రద్దుచేసేందుకు నిరసనగా పార్లమెంటు భవనం ఎదుట శాంతియుత ప్రదర్శన జరపబోతున్నామని సోషలిస్టుపార్టీ కార్యాలయమం చేశక్కడ ప్రకటించింది

కమ్యూనిస్టులు, వామపక్ష సోషలిస్టులు, కె ఎం. పి పార్టి కలిసి నిర్ణయించిన యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్ కూడా ఆ రోజు పార్లమెంటు ఎదుట ప్రదర్శన జరుపుతుంది.

బ్రిటిష్ ప్రధానితో ఈజిప్టు రాయబారి చర్చ

లండన్ మే 6 బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఈజిప్టు రాయబారి ఫుల్కీ అమీర్ పాషా, ఇద్దరు కలుసుకొని ఆంగ్లో- ఈజిప్షియన్ తగాదాన గూర్చి అరగంటసేపు చర్చించారు అయితే ఈ సమావేశంలో చలనకు అధికార ప్రతిపత్తి ఏమీలేదు అదికాక ఈ సమావేశంలో చలన వైనం ఏమిటో గూడా బయటకు తెలియడంలేదు అధికారులు అంతిగా మౌనం వహించివున్నారు

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోని ఈడెన్ ఈ సమావేశంలను ఏర్పాటు చేశారు ఇది కామన్సు భవనంలో జరిగాయి మున్ముందు ఈజిప్టు బూ బ్రిటిషు రాయబారి రిచర్డుసన్, సూడాన్‌లో బ్రిటిషు గవర్నర్ జనరల్ రాబర్టు హులేలు లండనకు వచ్చివున్నప్పుడు, తాను స్వయంగా ఈజిప్టు వివాదాన్ని స్వయం గా విన కోరుతున్నట్లు చర్చిల్ ఒక అభిలాషను వెల్లడించారు ఆ అభిలాషకు అనుకూలంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది

బ్రిటిష్ స్థానికసంస్థల ఎన్నికలు

లండన్, మే 6: బ్రిటిష్ స్థానిక సంస్థల ఎన్నికల్లోని రెండవఘటంలో 104 సీటును కిందటిసారికన్నా ఎక్కువగా తాము సంపాదించినట్లు బ్రిటిష్ లేబర్ పార్టి నేడు ప్రకటించింది లేబర్ పార్టీకి వెనకటికన్నా 82 సీటే ఎక్కువ వచ్చినవని కన్సర్వేటివ్ పార్టి చెబుతున్నప్పటికీ, తాను వెనకటి బలంలో 62 స్థానాలను గోల్పోయినట్లు అంగీకరించింది

ఎన్నికల ప్రారంభమయిన ఈ ఎన్నికలు ఈ వారంలో పూర్తి అవుతివి 500 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతవి ఇప్పటివరకూ వివిధపార్టీల బలాలు ఈ విధంగా ఉన్నట్లు కన్సర్వేటివ్ పార్టి ప్రకటించింది

కన్సర్వేటివ్ 289 (వెనకటి స్థానాలకన్నా 62 స్థానాలు, కొత్త గెలుపులు13), లేబర్ 505 (14 స్థానాలు, 82 కొత్త గెలుపులు), స్వతంత్రులు 896 (28 స్థానాలు, 9 కొత్త గెలుపులు), లిబరల్స్ 14 (8 స్థానాలు, 6 కొత్త గెలుపులు)

జపాన్ - ఇండియా సంధి పత్రము

టోకియో, మే 6: జపాను, ఇండియాల మధ్య వ్రాసికోబడ బడ్డ సంధిపత్రము విషయమై త్వరలోనే రాయబారములు సాగింపబడునని తెలియచున్నదని జపాను విదేశాంగ కార్యాలయములోని ఒక అధికారి అన్నారు

హైదరాబాదులో ఏ. ఐ. సి. సి సభ

ఏర్పాట్లకై కార్యదర్శి రాక

హైదరాబాదు మే 6: ఏ ఐ సి సి. సమావేశం ఈసారి హైదరాబాదులో ఆగస్టునెలలో జరుగనున్నది ఈ సమావేశం ఏర్పాట్ల సందర్భంగా కాంగ్రెసు కార్యదర్శి లాల్‌బహదూర్‌శాస్త్రిగారు ఈ నెల 17 వ తేదీనాడు ఇక్కడికి రానున్నారు పనిలోపనిగా శాస్త్రిగారు డిప్యూటీ స్పీకర్ ఎన్నికలో కాంగ్రెసు ఎందుకు ఓడిపోయిందోకూడా విచారించదలచుకొన్నారు

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

ఢిల్లీ, మే 7: మే నెల 81 తేదీని, జూను 1 తేదీని కాంగ్రెసు కార్యవర్గము సమావేశము కావలెనని కాంగ్రెసు అధ్యక్షుడు ఆహ్వానములు పంపించారు

మైసూరు ప్రజాపార్టీ సభ

మైసూరు, మే 6 మైసూరు కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ తొలి వార్షిక మహాసభ ఈరోజున పర్సీలూరులో జరిగింది ప్రభుత్వంవారు కాపవసభను సంప్రదించండి ఆహార ధాన్యాల ధరలను పెంచడాన్ని సభవారు గట్టిగానిరసించారు

ఆహార పబ్లిడీల లోటు పూడ్చడానికి ధరలు పెంచడ మొక్కటే చాలదన్నారు అసలు ఆహార కంట్రోలు పూర్తిగా ఎత్తివేసివుండవలసిందన్నారు

సంస్థానం నలుమూలల నుంచీ దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు బి హువేగౌడ (యంయల్ ఎ) గారు సభాధ్యక్షత వహించారు (ప్రజాస్వామికం జయప్రదంగా కొనసాగడానికి బలిష్టమైన ఒక ప్రతిపక్షం ఉండవలసిన అవసరాన్ని తెలియజేశారు.

ఢిల్లీరాష్ట్ర శాసన సభలో హస్తలాఘవం

న్యూఢిల్లీ మే 6: ఢిల్లీ రాష్ట్ర శాసనసభ నేడు ప్రథమ సమావేశం జరుపుతుండగా ప్రతికూలపక్ష సభ్యుడయిన జంగ్ బహదూర్ పీలుసుమీద ఎవరోహస్తలాఘవవిద్యప్రదర్శించారు

పి తిరగటి రాష్ట్రాల మంత్రులకు శాసనసభలో ఓటుచేసేఅధికారం లేదన్న విషయమై వాదించవలసిందని కోరుతూ ఈయన భారతరాజ్యాంగం ఎన్నికలనూ న్యాయల్ 'పి' తిరగటిరాష్ట్రాల చట్టం మొదలైన గ్రంథాలను, పత్రికలనుతీసుకుని సమావేశానికివెళ్ళారు ఆయన తీవ్రంగావాదిస్తూ, స్పీకర్ రూలింగును వింటున్న సందర్భంలో ఎవరోచల్లగా ఆయన పంటమీద్నున్న 'మీటబరువు' తీస్కొంటారు

అయితే సమావేశం వాయిదా పడేవరకూ జంగ్ బహదూర్ యీ సంగతి తెలుసుకోలేదు తాను ఈ విషయమై స్పీకర్‌కు ధైర్యాదుచేయగా ఆయన విచారిస్తానని చెప్పినట్లు యీయన విలేఖరులకు తెలియజేశారు

ఇంతకూ స్పీకరురూలింగ్ ఆయనకు వ్యతిరేకమే అయింది.

ప్రభుత్వ పక్షమే ఎక్కువ అప్రమత్తతతో మెలగాలని అసెంబ్లీలో అభిభాషణ

ప్రతివ్యవహారంలోప్రజలశ్రేయస్సే ప్రధానమని సభ్యులకు హితవు

మద్రాసు, మే 7

"ప్రభుత్వం సంఘంలో ఒక భాగము అటులనే ఈ సభగూడా సంఘంలో అంతర్భాగమే అందువల్ల భారత జాతియొక్క, రాష్ట్ర ప్రజలయొక్క శ్రేయస్సు నెంచే సభ్యులు ఈ సభలో చేసే చర్చలూ ప్రతి వ్యవహారమూ నిర్వహించాలి స్పీకరు ఆయావర్గమని గాక పర్వతరాల హక్కును, స్వేచ్ఛను కాపాడే సంరక్షకుడు ఇప్పుడు అసెంబ్లీలో ప్రతిపక్షంవారు తమ హక్కులగూర్చి పంతము వెల్లడించాయ ప్రతిపక్షంఇక్కడబలంగాఉన్నదనగనుక వారి హక్కులను వారు సంరక్షించుకోగలరు ఇప్పుడు మెజారిటీ హక్కులు పోవచ్చు ప్రభుత్వానికి స్వేచ్ఛ లేకపోవచ్చు అందువల్ల ప్రతిపక్షంకన్న ప్రభుత్వమే అప్రమత్తంగా ఉండాలి ఏది ఎట్లున్నా, స్పీకర్లు సభానుల్యాదను గౌరవాన్ని నిలబెట్టే విధ్యుక్తంగా వర్తిస్తారనడానికి వాగ్దాట్టి సందేహములేదు," అని మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నేడు అసెంబ్లీలో స్పీకరు శివషణ్ముఖంగారు ఎన్నికైనందున అభినందన సమర్పణ సందర్భంగా ప్రశ్నోత్తరాల తరువాత చెప్పారు

రాజగోపాలాచారిగారు, శివషణ్ముఖంగారు కలసి అధ్యక్షస్థానానికి నివారణకు తెలిసి పనిచేసిన తోడ్పాటుంటే దేశాలకు చెన్నరాష్ట్రంలో జరిగిన ఈ ఎన్నిక ఒక గుణపాఠాన్ని చెప్పినదన్నారు ఆ దవాహక్కులు పరిగా పాటింపబడలేదనే విమర్శకు సమాధానంగా పరూపత్వ మేగాక వారికి అధిక ప్రయోజనంగూడా కలగవచ్చునని, మొదట శాంతి తిక్కటగాఉన్నామ నేభావం ఉన్నా శివషణ్ముఖం, ప్రజలలూ అయి నిజ్యంభించే ఉద్యమ తిరంగాలను గాని ఎవ్వరుగాని ఆపలేరన్నారు నిమ్నజాతులకు చెందిన శివషణ్ముఖంగారివాడు ఈనభాస్థానాన్ని అలంకరించ కలరని ఊహించ లేదన్నారు శాసనసభలో ప్రభుత్వ ప్రతిపక్షాల స్థితిగతులను గూర్చి రాజగోపాలాచారిగారు ఇల్లా చెప్పారు:

"1937 లో 15 ఏండ్ల క్రితం నేను ప్రధానిగా ఉన్నపుడు ప్రభుత్వబలం చాలా అధికంగాఉన్నది ప్రతిపక్షం చాలా అల్పంగాఉంది అప్పుడు బలమైన ప్రభుత్వం ముందు ప్రతిపక్ష హక్కులను కాపాడవలసిన భారం ఆపారంగా అధ్యక్షులపై ఉండేది ఇప్పుడు మీరు మెజారిటీలో ఉన్నారు అల్పసంఖ్యాకులు చాలా అల్పంగాఉంది ప్రతిపక్షం చాలా బలంగల్గి ఉన్నది. ప్రతిపక్ష సభ్యులు తమ హక్కులగూర్చి బాధ్యతలగూర్చి చాలా అప్రమత్తులై ఉన్నారు అందువల్ల సభ్యుల స్వేచ్ఛాహక్కుల సంరక్షణగూర్చి మీ మ్మల నెవ్వరు హెచ్చరించవలసిన పనిలేదు అందువల్ల ప్రతిపక్షసభ్యుల ఆదర్శాన్ని గమనించి, ప్రభుత్వం వారు తమహక్కులకు భంగంలేకుండా అప్రమత్తులై ఉండటం మేలు

"ప్రతిపక్షం బలమైనదైనందున స్పీకరు చిక్కు ఇంగులో పడ్డట్టుగా ఉండగలదు మీరు నిర్భయంగాను, న్యాయంగాను పర్వుల హక్కుల సంరక్షణకు పూనుకోవడానికి, సభ్యుల మర్యాదను కాపాడకోవడానికి వారికట్టి పంక్తి యయూలేదు జారిరెడ్డిగారు కామన్సు సభా మర్యాదల నేగాక మన సంప్రదాయాలను అపారాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు వాస్తవమే మన సంప్రదాయాలను, మన ఆచారాలను నిలబెట్టుకోవాలి అంతేకన్న ఇంకోమాట ఎక్కువ చెబుతాను పుస్తకాలు, పుస్తకాల్లో చెప్పినదే పట్టుకొని మనం ప్రాచీనాలుగూడ మన దేశ సంప్రదాయాలను పాటించాలి మన సంస్కృతి అపూర్వమైనది. మహా తత్వమయినది. మన ఆదర్శాలు చేయు వాటి రక్షణను మనం దృష్టిలో ఉంచుకొని, మన సంప్రదాయాన్ని, మన సంస్కృతిని, కాపాడుకోవాలి పైగా మనకు సభానుకూల్యత

(2-వ పేజీ చూడుడు)

మద్రాసునుండి రేడియో టెలిఫోన్ సౌకర్యాలు

కోటి రూపాయల వ్యయంతో ప్రత్యేక ప్రణాళిక

మద్రాసు మే 6: సంవత్సరాంతంలోగ మద్రాసునుండి ముఖ్యమైన విదేశాలతో రేడియో టెలిగ్రాము, టెలిఫోను సౌకర్యాలు ఏర్పాటు అవుతవి

ఈ పని నిమిత్తం గత వారంలో ఇండియా ప్రభుత్వ ఓవర్ సీస్ కమ్యూనికేషన్సు సర్వీసు జనరల్ మే నేజరు ఇక్కడికి వచ్చారు ప్రస్తుతము మద్రాసునుండి మలయా, దూరప్రాచ్యములతో మాత్రం పబ్లిక్ టెలిగ్రాఫ్ మార్గములున్నాయి ఇతర దేశాల విషయంలో మద్రాసు బొంబాయి మీద ఆధారపడవలసి వుంది బొంబాయి మీద మే ప్రపంచంలో చాలభాగం ఆధారపడకూడదు వుంది ఒక్క బొంబాయిలోనే ఈ కార్యమును కేంద్రీకరించుట అవాంఛనీయమని భావించి ఇండియా ప్రభుత్వము విదేశములతో వార్తా ప్రసార సౌకర్యాలను ప్రాంతీయంగా అభివృద్ధి చేయుటకు నిశ్చయించి ఒక పంచవర్ష ప్రణాళికను తయారుచేశారు

కోటి రూపాయల ఖర్చు అందనా వేయబడిన ఈప్రణాళిక క్రింద ప్రస్తుతం బొంబాయి ఢిల్లీలోని కేంద్రాలను నవీన పద్ధతులలో అభివృద్ధిచేసి కొత్తగా తూర్పు ప్రాంతమునకు కలకత్తాపట్టణ, దక్షిణ ప్రాంతమునకు మద్రాసుపట్టణ రెండు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు

మద్రాసు కేంద్రం క్రింద రు 28 లక్షల ఖర్చు అందనా వేయబడింది అవసరమగు పరికరాలకు ఆర్డరు ఇవ్వటం, అంతర్జాతీయ సర్వీసులు లాయకీఅయిన ఫలనిర్ణయం జరిగిందీ త్వరలో పని ప్రారంభమై అనుకున్నట్లు పనిజరిగితే ఈ సంవత్సరాంతంలోగానే మద్రాసుకు ఇతర దేశాలతో రేడియో టెలిగ్రాం, టెలిఫోను లంకె ఏర్పడగలదు

స్థిరాస్తి స్వాధీనం బిల్లు

అసెంబ్లీలో రివిన్యూ మంత్రి ప్రతిపాదన

మద్రాసు, మే 7: రివిన్యూమంత్రి శ్రీ కూణిక్కయిలు కాయకర్ ఇవ్వాళ అసెంబ్లీలో స్థిరాస్తిని తిరిగిపరిచుటకే అధికారమును 1950 మార్చి 81 వరకు ప్రభుత్వానికి ఇచ్చేటట్లును ప్రతిపాదించారు

ముంగుగ రివిన్యూమంత్రి పరిశీలన నిమిత్తం బిల్లును ప్రతిపాదించుటకు సభవారి అనుమతి కోరుతూ ఒక ప్రతిపాదనచేశారు

అంతట శ్రీ కె నెట్టి విశ్వనాథం గారు పరిశీలన నిమిత్తం బిల్లును ప్రవేశపెట్టుట అవసరం లేదనుకుంటామని అన్నారు స్పీకరుకూడా అల్లాగే అభిప్రాయ పడ్డారు

సభవారు అనుమతించిన తరువాత రివిన్యూమంత్రి స్థిరాస్తి స్వాధీన (అధికారముల పొడగింపు) బిల్లును సభవారు పరిశీలనకు తీసుకోవాలని ప్రతిపాదనను చేశారు

అంతకు పూర్వం సభాధ్యక్షుడు శ్రీ పి సుబ్రహ్మణ్యంగారు "అసెంబ్లీ రూల్సు 188 నిబంధన ననుసరించి స్పీకరు నిర్ణయించే తేదీన 1952/53 ఆర్థిక సంవత్సరానికి పబ్లిక్ అకౌంట్సు కమిటీకి 9 మంది సభ్యులను సభవారు ఎన్నుకోవాలని" ప్రతిపాదించారు

తరువాత స్పీకరు సభను శుక్ర తేదీ ఉదయం 11 గంటలవరకు వాయిదా వేశారు

లండన్, మే 7: బ్రిటిషు ప్రభుత్వం లోరవాణా, పారవిమాన యానం కాలభద్రతలమంత్రిగా ఉన్న జార్జ్ లాంబ్ నిన్న రాత్రి అనారోగ్య కారణంగా రాజీనామా ఇచ్చారు.

దీనిని ప్రధాని చర్చిల్ విచారకరమని అభివర్ణించారు.

చైనా వెళ్లిన భారత రాయబార వర్గం

త్వరలో మావ్‌సీటుంగ్ స్వాగత సన్మానం

పెకింగు, మే 6: భారతప్రభుత్వము చీ చైనాకు పంపబడిన సాంస్కృతిక రాయబార వర్గము యిచ్చటకు చైనాలో పర్యటనచేస్తోంది. చైనా అధ్యక్షుడైన మావ్‌సీటుంగుగారు యీ రాయబారవర్గమునకు సందర్శనమిచ్చి త్వరలోనే స్వాగతమిస్తారు భారత రాయబారవర్గమునకు నాయకత్వము వహించిన విజయలక్ష్మి పండిట్ గారు నిన్న చైనా ప్రధానమంత్రి చౌఎన్ లాయిగారిని కలిసికొని మాట్లాడిరి పెకింగు నగరంలోని భారతీయ రాయబారి జరిపిన విందు సందర్భములో కలిసికొన్నారు చైనా విదేశాంగవ్యవహారములు సంస్థయందు పనిచేసే విదేశాంగ వ్యవహారి అధికారులను ప్రముఖులైన కొందరు మేధావంతులును సమావేశమైన సభలో నేడు విజయలక్ష్మి పండిట్ గారు ఉపన్యసించారు

గత సంవత్సరము ఇండియాకు చైనా దేశము రక్షణ టన్నుల ఆహారధాన్యములను భారతదేశానికి సప్లయి చేసేందుకు చైనాకు కృతజ్ఞులమని చెప్పెను భారతదేశంలో జనబాహుళ్యపద్ధతి రద్దు చేయబడుతున్నదనియు ప్రజలను ఆర్థికంగా ఉద్ధరించడానికి తగినప్రాజెక్టులు చేపట్టుట పదుకు ప్రభుత్వము కల్పించి పాటించుచున్నదని చెప్పెను

మావ్‌సీటుంగ్ విజయావకాశం

బొంబాయి, మే 7; అమెరికాకు ఈసారి జనరల్ ఐసెన్‌హోవర్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడగలడని ఆయన కాలంలో మరో వాల్లు సంవత్సరాల పాటన్నా శాంతి సురక్షితమై వుంటుందని శ్రీ గుజ్జంతి మెహతా అభిప్రాయపడ్డారు నేడు జోస్యంచెప్పారు

శ్రీ మెహతా తాను ఒకలక్ష మాటలకు సాముద్రికాలు చెప్పి, ఒకలక్ష జాతకాలను మాచివున్నట్లు చెప్పుకుంటున్నారు ఈ యన నేడు జనరల్ ఐసన్‌హోవర్ భవిష్యత్తును గూర్చి మాట్లాడుతూ ఇండియా రిపబ్లిక్ అధ్యక్షుని పదవియందు ఆయన శాంతిసాధనకు పూనుకోవలసి గలరని స్టాలిన్ ఈ అవకాశాన్ని జారవిడుచుకోక, శాంతికార్యాలకు దోహదాన్ని కల్పించగలరని చెప్పారు

ఇండియా పీలోను పంజాబులు ఒకసారి జరిగిన ఎన్నికలలో బాగుపడగలవని, కాశ్మీర్ మధ్యవర్తిత్వంలో డా॥ గ్రాహంకృతిక్యత్నాలు కొనగలదనిన్నీ, అబ్దుల్లా ఉపన్యాసంలో పుట్టిన అనుమానాలు అరిజాన్ వాటికి తొలగిపోగలవని గూడా ఆయన జోస్యం చెప్పారు శ్రీ మెహతా ఇప్పుడు అమెరికా ప్రయాణమై పోతున్నారు

యూరోపియన్ యూనియన్ విజయావకాశం

బొంబాయి, మే 7; అమెరికాకు ఈసారి జనరల్ ఐసెన్‌హోవర్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడగలడని ఆయన కాలంలో మరో వాల్లు సంవత్సరాల పాటన్నా శాంతి సురక్షితమై వుంటుందని శ్రీ గుజ్జంతి మెహతా అభిప్రాయపడ్డారు నేడు జోస్యంచెప్పారు

శ్రీ మెహతా తాను ఒకలక్ష మాటలకు సాముద్రికాలు చెప్పి, ఒకలక్ష జాతకాలను మాచివున్నట్లు చెప్పుకుంటున్నారు ఈ యన నేడు జనరల్ ఐసన్‌హోవర్ భవిష్యత్తును గూర్చి మాట్లాడుతూ ఇండియా రిపబ్లిక్ అధ్యక్షుని పదవియందు ఆయన శాంతిసాధనకు పూనుకోవలసి గలరని స్టాలిన్ ఈ అవకాశాన్ని జారవిడుచుకోక, శాంతికార్యాలకు దోహదాన్ని కల్పించగలరని చెప్పారు

ఇండియా పీలోను పంజాబులు ఒకసారి జరిగిన ఎన్నికలలో బాగుపడగలవని, కాశ్మీర్ మధ్యవర్తిత్వంలో డా॥ గ్రాహంకృతిక్యత్నాలు కొనగలదనిన్నీ, అబ్దుల్లా ఉపన్యాసంలో పుట్టిన అనుమానాలు అరిజాన్ వాటికి తొలగిపోగలవని గూడా ఆయన జోస్యం చెప్పారు శ్రీ మెహతా ఇప్పుడు అమెరికా ప్రయాణమై పోతున్నారు

సె. 144 అమలుపై విరామ తీర్మానం: స్పీకర్ తిరస్కృతి

ఎన్నికలో గెలిచినందుకు శివషణ్ముఖం పిళ్లైగారికి సభ్యుల అభినందనలు

మదరాసు, మే 7. మదరాసు అసెంబ్లీ యీవాళ ఉదయం 11 గంటలకు కొత్త భవనంలో నూతనంగా తిరిగి ఎన్నుకోబడ్డ స్పీకరు శ్రీ జే శివషణ్ముగంపిళ్ళగారి అధ్యక్షతిక్రింద సమావేశమైంది ప్రారంభంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు విరామ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దాన్ని స్పీకరు నిరాకరించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, నిన్నటిరోజున ప్రభుత్వం నగరంలో రుం డీ యాక్ పార్టీవారి సభ్యులు, కమ్యూనిస్టుసభ్యుల నుదేశించి, అనులు పరచిన 144 సెక్షను ఉత్తరువు సభ్యుల హక్కులను భంగపరచినదని పోలీసు ఉద్యోగులు సభా ప్రాంగణంలోనే కాపలాకాస్తూ సభ్యుల రాకపోకలను అటంకపరచడమే గాక యిబ్బంది కూడా కలిగించినారని ఇట్టి అత్యవసర విషయమును చర్చించుటకు ఇతర కార్యక్రమం వాయిదావేసి చర్చకు అవకాశ మివ్వవలెనని కోరినారు

స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్ళగారు ఈ ప్రతిపాదనలో తెలుపబడిన ఉత్తరువు ప్రభుత్వము దినదినము చేసే ఉత్తరువులకు సంబంధించినది గా వున్నది, ఇతర కార్యక్రమం ఆపి యీ విషయానికి అవకాశమిచ్చి చర్చించవలసిన అవసరము లేదని తీర్పు ఇచ్చారు

ఈ విషయమై ముఖ్యమంత్రి తన అభిప్రాయం తెలుపుతూ 144 సెక్షను క్రిమినల్ ప్రొసీజరుకోడులోక్రింద చేయబడిన ఉత్తరువుగా నున్నందున అది చర్చించుటకు యీసభ పరిధిలోని స్థలం కాదనీ, అయితే ఆ ఉత్తరువు సభ్యుల హక్కులను భంగపరచినదనే ఉద్దేశ్యంతో ప్రతిపాదించేటయితే అసంగతి కిందే అగునని అన్నారు అధ్యక్షస్థానమే తెలిపివేసినదీతిని ప్రతిపాదనను నిరాకరిస్తూ తీర్పు యిచ్చారు

తరువాత పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు నిన్న సభాస్థలం ముందుర పోలీసులు 9 గురిని అరెస్టు చేయుటవలన ఏర్పడిన పరిస్థితిగూర్చి చర్చించుటకు సభా కార్యక్రమము వాయిదా వేయాలని ప్రతిపాదించగా, స్పీకరు తానవకాశ మిచ్చి ప్రతిపాదనలో తెలిపిన కారణాల ప్రకారం యీ ప్రతిపాదనకూడా అంగీకరించదలేదని నిరాకరించారు.

స్పీకరు డిప్యూటీస్పీకర్లకు అభినందనాలు

అనంతరం స్పీకరును, డిప్యూటీ స్పీకరును అభినందిస్తూ ప్రసంగాలు జరిగాయి సభానాయకుడు శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు శ్రీ జె శివషణ్ముగం పిళ్ళగారు రెండోపర్యాయం స్పీకరు గా ఎన్నుకోబడినందుకు మనః పూర్వక అభినందనాలు తెలుపుతున్నామన్నారు శ్రీ పిళ్ళగారు పెనుకటి అసెంబ్లీ సభ్యులు, కమ్యూనిస్టుసభ్యుల నుదేశించి, అనులు పరచిన 144 సెక్షను ఉత్తరువు సభ్యుల హక్కులను భంగపరచినదని పోలీసు ఉద్యోగులు సభా ప్రాంగణంలోనే కాపలాకాస్తూ సభ్యుల రాకపోకలను అటంకపరచడమే గాక యిబ్బంది కూడా కలిగించినారని ఇట్టి అత్యవసర విషయమును చర్చించుటకు ఇతర కార్యక్రమం వాయిదావేసి చర్చకు అవకాశ మివ్వవలెనని కోరినారు

స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్ళగారు ఈ ప్రతిపాదనలో తెలుపబడిన ఉత్తరువు ప్రభుత్వము దినదినము చేసే ఉత్తరువులకు సంబంధించినది గా వున్నది, ఇతర కార్యక్రమం ఆపి యీ విషయానికి అవకాశమిచ్చి చర్చించవలసిన అవసరము లేదని తీర్పు ఇచ్చారు

ఈ విషయమై ముఖ్యమంత్రి తన అభిప్రాయం తెలుపుతూ 144 సెక్షను క్రిమినల్ ప్రొసీజరుకోడులోక్రింద చేయబడిన ఉత్తరువుగా నున్నందున అది చర్చించుటకు యీసభ పరిధిలోని స్థలం కాదనీ, అయితే ఆ ఉత్తరువు సభ్యుల హక్కులను భంగపరచినదనే ఉద్దేశ్యంతో ప్రతిపాదించేటయితే అసంగతి కిందే అగునని అన్నారు అధ్యక్షస్థానమే తెలిపివేసినదీతిని ప్రతిపాదనను నిరాకరిస్తూ తీర్పు యిచ్చారు

తరువాత పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు నిన్న సభాస్థలం ముందుర పోలీసులు 9 గురిని అరెస్టు చేయుటవలన ఏర్పడిన పరిస్థితిగూర్చి చర్చ

గంటల పంచాంగం

కందున సంవత్సర వైశాఖ శుక్ల చతుర్దశి
1952 మే 8 గురువారం
శుక్ల చతుర్దశి రా 8-17 చిత్ర ప 4-1
వర్జ్యం రా 9 29 ల 11-8 వ
శుక్ల పూర్ణిమ మే 9 శుక్రవారం
శుక్ల పూర్ణిమ రా 1-42 హస్త ప 8 26
వర్జ్యం రా 8-47 ల 10-19 వ

ఆంధ్రపత్రిక

ఒకరు లేదుగ మొదలిందిన పత్రికకు
యుక్తియను తన మనసుందున గని శా
స్త్రోక్తంబు నవిసేయుటకిని పరాయణము
పత్రపరర్మకపత్రకుం నెల్లన్ (మహాభారతము)

కందున సం॥ వైశాఖ శుక్ల చతుర్దశి
గురువారం

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఎన్నిక

డాక్టర్ రాజేంద్రప్రసాద్ రిపబ్లిక్ అధ్యక్షుడుగ ఎన్నిక

అవుతారా కారా అనే విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలూ లేవు వారితో పోటీ చేసిన ప్రొఫెసర్ కె టి షా ప్రభృతులకు కూడా తమకు ప్రాప్తించేది పరాజయమేనని తెలుసు కాని పండిట్ నెహ్రూ అభ్యర్థుని ఎన్నికకు పూర్వం ప్రకటించినట్లు రాజన్ బాబుకు ప్రత్యర్థు అంచరికంటె ఎన్ని ఎక్కువ వోట్లువస్తవన్నదే అసలు ప్రశ్న. డా॥ రాజేంద్ర ప్రసాద్ అత్యధిక వోట్లతో ఎన్నిక కావాలని పండిట్ నెహ్రూ అభిమతం. అలాగే ఎన్నిక అవుతారని ప్రజా సామాన్యమిశ్వాసం పండిట్ నెహ్రూ అభిమతం ఈదేరింది ప్రజాసామాన్యం విశ్వసించినట్లే రాజన్ బాబు అత్యధిక వోట్లతో ఎన్నికై నారు రాజేంద్రబాబుకు వచ్చిన మొత్తం వోట్లలో మగతా అభ్యర్థులందరికీ కలిపి అయిదోవంతు వోట్లు అయినా రాలేదు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాంగ్రెసుపార్టీ అభ్యర్థి అని, కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ "ఖైదీ"గా వుంటున్న అన్వాతంత్రుడని కమ్యూనిస్టులు ఎంత ప్రచారం చేసినా ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది రాజేంద్రబాబుకు వచ్చిన 5,07,400 వోట్లలో కాంగ్రెసు వోట్లేగాక, కాంగ్రెసేతర వోట్లుకూడా వున్నవని రాష్ట్రాలవారీ వోటింగు వివరాలు పరిశీలిస్తే స్పష్టమౌతుంది వున్న రాష్ట్రంలో కాంగ్రెసుకు మెజారిటీ లేదని యు డి యఫ్ వాదం ఇక్కడ రాజేంద్రబాబుకు 197 మంది అసెంబ్లీ సభ్యులు వోటు వేశారు "యు డి యఫ్ అభ్యర్థి" ప్రొఫెసర్ కె టి షాకు 141 వోట్లు మాత్రమే వచ్చినవి అలాగే తిరువాన్కూర్ కొచిన్‌లోనూ రాజన్ బాబుకు 55 వోట్లురాగా ప్రొఫెసర్ షాకు 36 మాత్రమే వచ్చినవి అలాగే కాంగ్రెసు మంత్రి వర్గంలేని పెప్సూలో కూడా ప్రొఫెసర్ షాకు రాజేంద్రబాబుకు వచ్చిన్ని వోట్లు మాత్రమే వచ్చినవి కాంగ్రెసుకు మెజారిటీవున్న రాష్ట్రాల్లోనేగాక, కాంగ్రెసుకు మెజారిటీ లేని రాష్ట్రాల్లోకూడా రాజేంద్రబాబుకే మెజారిటీ వోట్లు వచ్చినవి.

ప్రొఫెసర్ షా పరాజయం వల్ల వారిని రిపబ్లిక్ అధ్యక్షుడికు అభ్యర్థిగా ప్రతిపాదించిన కమ్యూనిస్టుపార్టీకి వచ్చిన నష్టంగాని, కలిగిన పరాభవంగాని ఏమీ లేదు వారొకసిద్ధాంతాన్ని భారతప్రజానీకం చేత ఆమోదింప చేయడానికి ప్రొఫెసర్ షాను పోటీ పెట్టారు వోటర్లు కమ్యూనిస్టుల సిద్ధాంతాన్నీ, ప్రొఫెసర్ షానూ తిరస్కరించివేశారు అయితే ఇందువల్ల కమ్యూనిస్టుపార్టీకి ప్రత్యేకించి బోయింది ఏమీ లేదు ఒకవిధంగా ఈ ఎన్నిక వారికి లాభదాయకమే అయింది దేశం మొత్తంమీద, ఇతరపార్టీలకు చెందినవారు రెండరు తమతో కలిసి వస్తారో కమ్యూనిస్టులు తెలుసుకోకలిగారు తమ గాలే గిట్టని శోషలిస్టులను సైతం తమ "సిద్ధాంతాల" నిరూపణకు ఉపయోగించు కోగలమనే విశ్వాసం కమ్యూనిస్టు పార్టీవారికి ఈ ఎన్నికవల్ల కలిగి వుండవచ్చు కాంగ్రెసు ప్రతికూల శక్తులను సంఘటిత పరచడానికి ఇలాగే ప్రయత్నిస్తూవుంటే విజయాన్ని సాధించగలమనే విశ్వాసం ఆ పార్టీ నాయకులకు ఈ ఎన్నిక వల్ల కలిగివుంటుంది

అసలు పోటీ లేకుండా డాక్టర్ రాజేంద్రప్రసాద్ రిపబ్లిక్ అధ్యక్షుడుగా ఎన్నిక అయివుంటే అయన అర్హతకు వారి యోగ్యతకు తగివుండేది అయితే ఈ ఎన్నిక భారత ప్రజాహృదయంలో రాజేంద్రబాబుకు ఎట్టి స్థానం వున్నదో నిరూపించడానికి యథార్థానికి అట్టి నిరూపణ అవసరమే లేదు—ఉపయోగపడింది. అంతేగాదు కాంగ్రెసేతర రాజకీయపక్షాల నిజస్వభావం, యథార్థ స్వరూపం తెలుసుకోడానికి కూడా ఈ ఎన్నిక ఉపకరించింది మహాత్ముని మార్గాన సర్వోదయ సాధనకు కంకణం కట్టుకున్నది కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ గాంధీ మార్గానువర్తులలో రాజన్ బాబును మించిన భారతీయుడు లేడని ఆచార్య కృపలానీగారైనా అంగీకరించక తప్పదు అంతేగాదు ప్రొఫెసర్ షా గారికిగాని, వారిని ప్రతిపాదించిన ప్రముఖులకు గాని, గాంధిజీ సిద్ధాంతాల్లో గాని గాంధిజీ మార్గంలోగాని నమ్మకం ఈషణ్మాత్రమూ లేదని ప్రజాపార్టీ నాయకులు పైకి అంగీకరించకపోయినా గ్రహించి వుండక తప్పదు.

ఎన్ని శక్తులు ఏ విధంగా కలిసిపోయినా ప్రజా విశ్వాసాన్ని, అభిమానాన్ని, గౌరవాన్ని సంపాదిందడం అంతి సులభంగాదని ఈ ఎన్నిక అందరికీ ఋజువుచేసింది రాజన్ బాబు అనుభవము, ప్రతిభ, మరొక అయిదు సంవత్సరాలు లభ్యంకావడం ఈ తరుణ ప్రజాస్వామిక భవిష్యత్తుకు శుభసూచన తమ రాజ్యాంగాన్ని పాలిస్తూ తన ప్రభుత్వాలు జరాజ్యాంగాన్ని అతిక్రమింపకుండా మాడగల సమర్థుడు రాజన్ బాబు భారతీయ సంప్రదాయాలను, ప్రాచీన సంస్కృతినే గాక యథార్థ భారత దేశాన్ని నిత్య జీవితంలో అనుక్షణం ప్రతిబింబింపచేయగల ఉత్తముడైన ఈ మహానాయకునికంటే అధ్యక్ష పీఠాన్ని అలంకరింపగల వారు మరొకరు లేరని పిల్లడించిన భారతీయ పౌరులు అభినందనీయులు.

దక్షిణ ఇండియా చిత్రకారుల సంఘం

పై సంఘం వార్షిక సర్వసభ్యసమావేశం మే 9 వ తేదీ సాయంగం ఎగ్మూరు మ్యూజియంలో జరుగుతుంది శ్రీ వి గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

దేశాభ్యుదయ సాధనమార్గం

నెహ్రూ అభిప్రాయాలు

టర్కిష్ పత్రిక వివరణ

న్యూఢిల్లీ, మే 6: మా దేశంలో జాతీయమైన సర్వేక్షణలను, సంపదలను, పటిష్టపరించి కష్టపడి పని చేస్తేనే తప్ప లాభంలేదు అందువల్లనే ఒకానొక ఆర్థిక ధర్మానికి తిలపెట్టక, ప్రభుత్వం ద్వారా, వ్యష్టి పరిశ్రమల ద్వారా, సహకార కృషిద్వారా, ఆకార్యాన్ని సాధించడానికి తిల పెట్టాం అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ తమధ్య ఇచ్చటకు వచ్చిన టర్కీ పత్రికా విలేఖరుల రాయబార వరంవారి దేశ పునర్నిర్మాణం నిమిత్తం జరుగుతున్న కార్యక్రమాలను వివరించి చెబుతూ అన్నారు ఇస్తాంబుల్ నుంచి వెలువడుతున్న "వతన్" అనే పత్రిక ఈ గోష్ఠి సంతతిని ప్రకటించింది

పండిత నెహ్రూ ఈ విలేఖరులతో మాట్లాడిన విషయాలను ఈ పత్రిక ఈ విధంగా ప్రకటించింది: "వ్యవసాయం, నీటి పారుదల సౌకర్యాలు, విద్యుదుత్పత్తి, వీటిని సాధించడంలో పని తిలబగవు కాకుండా వుండేందుకు గాను ప్రభుత్వం పైపైటు వ్యవస్థలకుగూడా ఆ యా విషయాలో ప్రోత్సాహాన్ని ఇస్తున్నది అయితే ఈ వ్యవస్థలు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించే వీల్లు లేకుండా చేయబడుతున్నాయి. ఒక్క దేశం సౌభాగ్యం తప్ప మరేవిషయం వీరికి ధ్యేయం కాకుండా వుండేటట్లు మాడబడుతున్నది ప్రభుత్వ అధుపాజ్ఞలలో వీరు పనిచేస్తూ వుండవలసి వుంది మితిమీరిన కేంద్రీకరణం జరగకపోవడం చూడబడటమే గాక, వారివారికి వున్న అనుభవ జ్ఞానం దేశం అభ్యున్నతికి సమాయత్తం చేయబడటం గూడా సాధ్యం అవుతున్నది

మేము అనుసరిస్తున్న ఈ ఆర్థిక విధానానికి లక్ష్యాలు రెండు (1) ప్రజల జీవితప్రమాణాన్ని హెచ్చించడం (2) సమాజసామ్యాన్ని నెలకొల్పడం టాటలి పేరియన్ పద్ధతులను అనుసరించడం వల్ల ఈ లక్ష్యాలను త్వరగా సాధించవచ్చునన్న భావం ఒకటి వ్యాప్తిలో వుంది కాని ఈఅతి కారవాగరూ చిక్కుకుపోయి, అటాటలి పేరిచన్ బాంబలో కాలు వేయడంకన్నా విన్యాసైన విషయం ఇంకోటి లేదు ఆ బాంబులో పడితే, అది కోరేబలి ఇంతి అంతా కాదు ధర్మసమ్మతాలు కాకపోటంటివన్నీ, హింసాయుతములైనటువంటివన్నీ, దేశంలో ప్రజల వ్యక్తిత్వాన్ని నంపేటటువంటివన్నీ పనులు ఈటాటలి పేరిచన్‌లో చేస్తాయి. ప్రజాస్వామ్య ధర్మవిహితమైన మార్గాలను అనుసరించడం వల్ల ఫలితాలు త్వరగా కల్గుతున్నట్లు కన్పించవచ్చునాని, నిజానికి ఈ పద్ధతుల వల్ల సాధించిన పనులే ఊర్జితఫలవంతాలున్నూ, చిరకాలం వుండిపోయేవున్నీ అయివుంటాయి

పోతే ఇండియా పాకిస్తాన్‌ల మధ్య విభేదాలగూర్చిన సంగతులవున్నాయి ఒకప్పుడు ఇవి చాలా తీవ్రం అయి వస్తాయి, నేను దేశరక్షణకు గాను తీసిన చర్యలు తీసుకోలేదని దేశంలో తీవ్రవాదులంతా పన్నుతున్నారు నేను వారికి ఈ విధంగా సమాధానం చెప్పాను: మనం గనుక అటువంటి చర్యలకు దిగితే, యుద్ధం తథ్యమై కూర్చుంటుంది అట్టి యుద్ధం రావడం నాకు ఇష్టంకాదు. మీకు గూడా కావాలని వుందని నే అనుకోవడంలేదు అందువల్ల అట్టి చర్యలు తీసుకోవడంలేదు ఈ తీసుకోకపోవడంవల్ల ఏమి జరిగినా, అందుకు అయిన బాధ్యతినంతా నేను వహిస్తాను: అని యిక ఈ తిగాదాలు పరిష్కారం అయితే కానుంటుందన్న అభిప్రాయంతో ఎన్నిసార్లు రమ్మంటే అన్నిసార్లు కరాచీకిపోయి వచ్చాను నేను ఇలా చేసినందుకు మా దేశంలో తీవ్రవాదులు నన్ను ఇబ్బందులు పెట్టాలని చూచారు పాక్ ఏమతిపిచ్చి ప్రదర్శిస్తే, ఆమతిపిచ్చిలో నే దానికి సమాధానం చెప్పాలని వాదించారు యీ ఒత్తిడివిగూడా నేనుప్రతిఘటించాను మనం లౌకిక మైన, సర్వమతి సమానదీక్షితమైన రాజ్యాన్ని నిర్మించుకుంటున్నాం ఇతరులు యెవరో తిప్పదారుల్లో నడుస్తున్నారని మనం గూడా అ తిప్పదారుల్లో నడిచి, మన సిద్ధాంతాలను వదులుకుంటామా? అటా ఎన్నటికి జరగదు, అని నేను వారికి సమాధానం చెప్పాను ఎన్నికలలో యీ వాదాన్ని దేశానికి వివరించి, ప్రజలు ఈ వాదాన్ని బాగా సమర్థిస్తున్నట్లు తెలుసు కోకల్గాను ప్రజా కాంగ్రెసు విధానాన్ని బలపరుస్తున్నట్లు ఎన్నికలు ఖచ్చితంగా తేల్చి చెప్పాయి

కాశ్మీర్ సమస్యవుంది. దాన్ని మనం ప్రాతిపదికగా పరిష్కరించేందుకు వీలులేదని మా భావం అనుకొన్నే ప్రాతిపదికగా తీసుకుని ఈసమస్యను పరిష్కరించడానికి నేను అంగీకరిస్తే మా దేశంలో ఇంకా 4 కోట్ల మనిషిలు వున్నారు గదా, వారిసంగతి ఏమవుతుంది? వారిని నేను వదులుతుంటామా? అట్లా ఎన్నటికి జరగదు కాశ్మీరులో మా సైన్యాలు వున్నాయంటే అసంస్థానం ప్రజలుశాంతి భద్రతలను కాపాడవలసిందని మమ్మల్ని అర్థించినదానికి ఫలితంగా వున్నాయి ప్రజలు జనవాక్యం ద్వారా తమ అభిమతం ఏమిటో తెల్పుకున్నమరుక్షణంలో మా సైన్యాన్నంతా ఉపసంహరించివేస్తాం ఇక అప్పుడు మా ప్రేమం అద్భుత ఏమీవుండదు

సింహళ భారతీయుల సత్యాగ్రహోద్యమం

సానుభూతి పరులైన సింహళీయుల నిరశనదీక్ష

కొలంబో, మే 6: సింహళ భారతీయ సత్యాగ్రహోద్యమంలో పాలుభూతి పూర్వకంగా ప్రవేశించిన శ్రీ ఎం ఇ అయహూన్ చేటిమంచి పంచదిన నిరశనవ్రతాన్ని పూనారు ఈయన ఇంతకుపూర్వం ఒకరోజు ఉపవాసం చేసివున్నారు

సింహళ భారతీయ కాంగ్రెస్ వర్గ నాయకులు, మీరు పానుభూతిపరులు మాత్రమే గనుక, ఈ కార్యక్రమానికి దిగవద్దని బ్రతిమలాడారుగాని, ఆయన తాను పానుభూతిపరుణ్ణి గనుక తన ఈ దీక్షను అడ్డుకావద్దని వారినిరోధించారు

పంచదిన నిరశనవ్రతానికి పూనుకున్నవారిలో శ్రీ రాజలింగం వేడు మూడోరోజులో ప్రవేశించారు ఈ విధంగా నిరశనవ్రతం పూనిన కాంగ్రెసు నాయకులలో ఈయన మూడో ఆయన తిక్కిన ఇద్దరు, అబ్బుల్ అజీజ్ ఎస్ లోండ మూడ్ లు విన్నటితో వ్రతాన్ని ముగించారు

వీలాను భారతీయులపట్ల ఆదేశం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ రివల్యూషనరీ సోషలిస్టు పార్టి నాయకుడు, అదిమలాన్ విధానం కన్నా హీనంగా వున్నదంటూ ఒక ప్రకటన చేశారు. సింహళీంలో నివాసాల ఏర్పరుచుకొన్న భారతీయులకు ఓటుహక్కు లేకుండా చేసి, ప్రజాజీవితానికి వారిని దూరంచేద్దామని ఈ ప్రభుత్వం బహిరంగంగా ప్రయత్నిస్తున్నదని, ఈ సమస్యకు అనుకూలంగా జాతీయ అంతర్జాతీయ ప్రజాబలాన్ని అండగా సమకూర్చవలసిన అవసరం వున్నదని ఆయన ఈ ప్రకటనలో స్పష్టంచేశారు

దక్షిణాఫ్రికా రాజకీయ ప్రతిష్టంభన

మలాన్ పార్టీతో ఇతరపక్షాలు సహాయనిరాకరణ

కేప్‌టౌన్, మే 6: దక్షిణాఫ్రికా పార్లమెంటులోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు, ఇతర ప్రతిపక్షాలు, ప్రభుత్వపక్షమయిన నేషనలిస్టుపార్టీతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నవని వి డి క్కడ తెలియవచ్చింది పార్లమెంటు నిర్మాణాల సబబు, లేకబులను నిర్మాణించటానికి పార్లమెంటు సభ్యులందరితో మా ఒక వ్యాయస్థానాన్ని నిర్మించాలని ప్రభుత్వపక్షం ప్రతిపాదించిన విషయమై ఆలోచనకు వ్యతిరేకి ఇచ్చుని ప్రతికూల పక్షాలు తీర్మానించినవి, ఈ అంశం మీద తిగాదాలో సంబంధాలు తెంచివేయబడ్డవని తెలుస్తున్నది

అయితే తూతిగాదాపట రంగుజాతులవారు నేటికీ అవక్తిపరచటంలేదు. యునైటెడ్ పార్టీ, లేబర్ పార్టీ, టార్చ్‌కమాండోలు కలిసి ఏర్పాటు చేసిన యునైటెడ్ ఫ్రంటులోకి తాము ఎటువంటి సంబంధాలూ పెటుకోవటం లేదని కేప్ వెస్టర్న్‌లోని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ప్రాంతీయ కార్యదర్శి నేడు వెల్లడించారు. ప్రస్తుతి కాజ్యాంగం మారకుండా చూడటమే యునైటెడ్ ఫ్రంటు పొందలైన తెల్ల జాతి పార్టీల సంకల్పమనీ, జాతివివక్షతతో ఉన్న ఈ రాజ్యాంగమే రంగుజాతుల కపాలన్నిటికి కారణమనీ అటువంటి రాజ్యాంగాన్ని నిలపటం కోసం జరిగే ఉద్యమంతో రంగుజాతులకు సంబంధంలేదని ఆయన ఉద్ఘాటించారు.

కేప్‌టౌన్ రంగుజాతి ప్రజల నిటీ కాన్సిలు రంగుజాతి వివక్షతపట్టాల పరిశీలనకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రత్యేక కమిటీలో సహకరించటానికి నేడు నిరాకరించింది

పూనాలో సోషలిస్టుల సత్యాగ్రహం

కాంగ్రెసువాదుల తోడ్పాటు

పూనా, మే 6: ఆహార సబ్సిడీలను రద్దుచేయటం మొదలైన వ్యవహారాల్లో భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా సోషలిస్టులు నిన్నటి నుంచి ఇక్కడ సత్యాగ్రహం చేస్తున్నారు నిన్న 15 మంది అరెస్టుకాగా, ఈవేళమరి 15 మంది సత్యాగ్రహం చేశారు తూదళం బయలు దేరబోతుండగా పోలీసులు అరెస్టు చేశారు.

ప్రసిద్ధ సుహాలాన్ని బాయకుడూ, గాంధీజీ ముఖ్య శిష్యుల్లో ఒకరుఅయిన పేరాపతి బాపట్ గారు మే 18 వ జరిగే సత్యాగ్రహానికి నాయకత్వం వహిస్తారనీ, ఆయన నాయకత్వంవల్ల బ్రహ్మాండమయిన ఫలితాలు కలగగలవనీ సోషలిస్టుపార్టి నేడు ప్రకటించింది.

నిన్న అరెస్టయిన 15 మందికీ, 14 రోజుకా ఉ నిచిన శిక్షలు విధించబడ్డవి కేంద్ర ప్రభుత్వ ఆహార విధానం పక్షపాతపూరితంగా ఉన్నదనీ, కాంగ్రెసు పెనారిటీగాఉన్న మద్రాసు, తిరువాన్కూర్ కొచిన్‌లలో సబ్సిడీ ఇచ్చి, కాంగ్రెసు లేనిగాఉన్న బొంబాయిలో ఎత్తివేయటం జరుగుతున్నదనీ ఆజ్ఞు నాయకుడు కోర్టులో ఆరోపించారు.

మదరాసు విశ్వవిద్యాలయం

ఎం బి బి ఎస్ పరీక్షాఫలితాలు

ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన యం బి బి యస్ పరీక్షలో యీ దిగువ రిజిస్టరు నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఎం బి బి ఎస్

పార్టు I

1 టు 4 7 10 టు 14 16 టు 20 22 టు 24 26 27 29 31 టు 43 45 టు 49 51 టు 59 62 65 టు 73 75 77 78 80 టు 85 87 టు 97 99 102 104 టు 114 116 టు 119 121 123 టు 125 127 టు 131 133 135 టు 143 145 147 టు 149 151 152 155 టు 159 161 162 164 166 167 169 టు 171 173 175 176 181 182 184 టు 193 195 టు 200 202 టు 208 210 టు 215 217 టు 222 224 టు 227 229 230 232 264 టు 242 244 టు 248 250 టు 256 259 262 268 269 270

ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థుల పరీక్షాఫలితాల ప్రకటనవలి పి వే యబడినవి

5 9 15 21 28 30 44 60 61 64 86 100 101 115 123 134 144 146 160 163 172 177 178 180 183 194 216 231 249

పార్టు II

రెండవ తరగతి 262 274 277 281 284 288 టు 290 292 294 296 299 300 301 310 312 323 325 టు 328 338 టు 335 339 టు 342 344 టు 347 350 352 354 360 369 371 372 376 378 379 381 383 384 390 392 395 397 401 టు 406 408 టు 410 412 416 423 425 428 429 431 433 439 442 444 టు 448 457 461 464 469 471 474 టు 476 480 481 484 486 488 489 493 495 496 499 500 504 505 510 515 518 519 522 529 530 534 541 544 552 561 567 569 571 573 575 576 580 581 589 590 592 594 595 599 600 602 604 టు 606 609 614 916 618 621

మదరాసు నగర నీటి సప్లయి

అభివృద్ధి స్కీములకు ప్రభుత్వ గ్రాంటు

మదరాసు, మే 6 మదరాసు నగరం నీటి సప్లయి అభివృద్ధికి గాను ప్రభుత్వం అమోదించిన స్కీముల నిమిత్తం కాస్టోలేమను వారికి రూ 105000 సగటు గ్రాంటుగా ప్రభుత్వం మంజూరు చేసింది

కొర్టలియార్ రేటినుండి ఎగువ సప్లయి కాలువకు నీరును పంపు చేయటానికి రూ 22000 రెడ్‌హిల్స్ చెరువులో కాలువలు త్రవ్వి ఆ నీరును తోడ్పు టకనుబద్ధ నుంచే నీరుకు కలిపేందుకు రూ 10000, 7 బావుల దివిజనులో 6 అంగుళాలపంపు యంత్రమును అమర్చటానికి రూ 8000 పైపేటు పబ్లిక్ బావుల నీరును పంపు చేయుటకు రూ 30000 12 పంపు పెట్ట క్రయం రూ 30000 యింకా మరికొన్ని కార్యములు నిమిత్తం యీ గ్రాంటు వచ్చింపబడుతుంది

కాస్టోలేమన్ సభలో నిన్న బక్కింగ్‌హాము కర్నాటిక్ మిల్లుకు రెడ్‌హిల్స్ నీరును ప్రస్తుతం తోడుకు సప్లయి చేస్తున్న 180000 గ్యాలెన్ల నుండి 2 లక్షలకు పెంచాలనే శ్రీ డి కే కృష్ణస్వర్ గారు ప్రతిపాదించిన తీర్మానం మీద ఓటిన ప్రసంగాలు జరిగి నిర్ణయం లేకుండా పోయింది.

రాజకీయబాధితుల భూములు

రాజాజీ అభిప్రాయం చదువుకొని ఒక బాధితుని మృతి

గుంటూరు, మే 6 సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, రాజకీయ బాధితుడు అయిన శ్రీ/పర్వతి శివ నిరయ్యగారికి రాసిన ప్రాస్తున్నారు:

"గుంటూరు జిల్లా పేట నివాసి, రాజకీయ బాధితుడును అయిన గంగరాజు కుటుంబరావుగారు (వయస్సు 40 సం॥ రములు) కడుబీద. ఆయనకు ముగ్గురు కుమారులు కుటుంబపోషణకు దరిగాన ఆ జాతా యిబ్బందిపడు చుండగా రాజకీయ బాధితుడైనందు రొంపేటులో 5 ఎకరములు భూమిని లభించినది. ఆ భూమిను సాగు చేయుటకు ప్రయత్నించుచుండగా, మూడు రోజుల క్రిందట రాజకీయ బాధితుల భూముల విషయమై పత్రికలలో ప్రకటింపబడిన రాజాజీ అభిప్రాయముల చదువుకొని నిర్విణ్ణులైనారు అంటే నిన్న ఉదయం 9 గం అకు చనిపోయినారు

డా॥ మేరియా మాంటిస్సోరీ కాలధర్మం

సూర్యిట్జ్ (హాలెండు), మే 6 చిన్న పిల్లలకు చదువు చెప్పటంలో ఒక నూతనవిద్యాపద్ధతిని కనిపెట్టిన డా॥ మేరియా మాంటిసోరీ నేటి రాత్రి హాలెండులో సూర్యిట్జ్ అనే ఊరిలో మరణించింది ఈమె పేరుతో అనేక దేశాలలో మాంటిసోరీ విద్యాలోధన విధానం వ్యాపించింది ఈమె యిటలీ దేశస్థురాలు ఈమె మొదటులో రక్త నాళంపగిలి మరణించింది ఈమె రోమన్ కాథలిక్కు క్రైస్తవురాలు

జొన్నవల్స గ్రామంలో ఘోరమైన అగ్ని ప్రమాదం

లక్ష రూపాయల ఆస్తి పరశురామ ప్రీతి

జొన్నవల్స, మే 1: విజయనగరం తాలూకా జొన్నవల్స గ్రామం యీ నెల 2 తేదీ ఉదయం 11 గంటలకు ప్రమాదవశేషమున అగ్ని ప్రజ్వరిల్లి 600 ఇండ్లు భస్మీ పటలమై పలి గడ్డి, ధాన్యము, నార, బట్టలు, కోళ్ళపుంజులు వగైరా సమస్త వాటిల్లినది రోగులు మనుష్యులకు దెబ్బలు తగిలినవి ప్రాణాపాయము లేదు 45 నిముషములలో సర్వనాశనము జరుగుటచేత ఎండగాలి తీవ్రతగుటచేత మంటలు చల్లార్చుటకు చేసిన ప్రయత్నములు విఫలములైనవి విజయనగరం అగ్నిమాపకదళం మంటలను ఆర్పేందుకు సహాయపడ్డారు అపారనష్టమునకు గురియైన 2000 పేల జనానికి గ్రామాభ్యుదయ సంఘంతరఫున గ్రామపెద్దలు ఆ దినమంతా అన్నదానము చేశారు

ప్రభుత్వము వెంటనే శ్రద్ధతీసుకుని ధనసహాయము చేసుకలెనని గ్రామాభ్యుదయ సంఘ కార్యదర్శి పి యస్ వి. కృష్ణంరాజు గారు విజ్ఞప్తి చేస్తున్నారు

బద్వేలు తాలూకా గ్రామంలో అగ్నిప్రమాదంవల్ల 30 వేల రూపాయల నష్టం

బద్వేలు, మే 6: ఈ తాలూకా ఉప్పుతిరిపేలి గ్రామములో మొన్న శుక్రవారమ్నాం 12 గంటలకు అగ్నిప్రమాదము సంభవించినది సుమారు 80 ఇండ్లు తగులబడినవి. మనుష్యులకు ప్రాణాపాయము కలుగలేదు గాని రెండు గొర్రెపిల్లలు తగులబడినవి. గ్రామప్రజలకు ముప్పై వేల రూపాయలు నష్టము సంభవించినది కడపనుండి మద్రాసు పెర్ సర్వీసు వారు వచ్చి చాలా సహాయపడి రాత్రి పండ్రెండు గంటల సరికి పూర్తిగా చల్లార్చినారు

శ్రమజీవుల పార్టీ సభ్యుని రాజీనామా

పడయాచీకి లేఖ

మదరాసు, మే 7 తమిళనాడు శ్రమజీవులపార్టీ సభ్యుడైన శ్రీ పి రత్నింయం యల్ ఏ గారు ఆ పార్టీనుండి రాజీనామా నిచ్చినట్లు యీ దినం ప్రకటించారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్ యస్ రామస్వామి పడయాచిగారికి ఆయన లేఖ వ్రాస్తూ కడలూరు తాలూకాలో ఒక గ్రామములోని చెన్నిలో 30, 31 వ తేదీలలోని జరిగిన బహిరంగ కలహం సందర్భంలో షెడ్యూలుజాతుల వారిపై పోలీసులుచూపిన జులుం విషయమై అసెంబ్లీలో తమ ప్రశ్న నేను టానికి అనుమతించక పోయినందుకు అసమ్మతిగాయి శ్రమజీవుల పార్టీ షెడ్యూలుజాతుల శ్రేయోభివృద్ధికి పాటుపడుతుంది కలిగియుండిని కారణం చేత తాను పార్టీలో తన సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నట్లు వ్రాశారు

బ్రిటిష్ ప్రతిపాదనలు. ఈజిప్టుప్రధాని తిరస్కృతి

కైరో, మే 6: ఈజిప్టు ప్రధాని హిలాలీపాషా నేడు ఫరూక్ రాజు అరవ పట్టాభిషేక వార్షికమహోత్సవం సందర్భంగా బ్రాడ్‌కాషు చేస్తూ, ఆంగ్లో-ఈజిప్షియన్ తిగాదాల ప్రస్తావ తెచ్చి, ఈ మధ్య బ్రిటన్ యీ విషయమై చేసిన ప్రతిపాదనలను తాను తిరస్కరించినట్లు ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగానైనా వెల్లడి చేశారు

ఈ తిగాదా పరిష్కారానికి మధ్యే మధ్యే పరిష్కారాలు పనికి రావు ఖచ్చితమైన, నిష్కర్షమైన పరిష్కారాన్ని మాత్రమే మేము అంగీకరిస్తాం అవుడోలు పరిష్కారాలను అంగీకరించేదేలేదు ఇటి పొడోలు మాయావాదాల్లో చిక్కుకొని ఇక మోసపోము అని ఆయన ఈ ఉపన్యాసంలో స్పష్టం చేశారు

భాషా రాష్ట్రాలు: రాజాజీ వైఖరి

స్వామి సీతారాం విమర్శ

మదరాసు, మే 6: స్వామి సీతారాం ఇవ్వాళ ఒక ప్రకటన చేస్తూ భాషా ప్రయుక్తంగా రాష్ట్రాముల విభజన మంచిదని సూచించి నందుకు రాజాజీని అభినందించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము ఆలస్యము అవుటకు గల చిక్కులు తత్కాలికమైనవి గాని సమస్యమైనవి గావు రాజాజీ అభిప్రాయాలు ఒక్కొక్క పత్రికలో ఒక్కొక్క విధంగా ప్రచురితమైంది. ఒక పత్రికలో భాషా ప్రయుక్తరాష్ట్ర విభజన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమని చెప్పినట్లు పడింది దానిని బట్టి రాజాజీ ఈ పనిని స్వాపరిష్కారమునకు పూనుకొనే ధోరణి కనబడదు ఇది ఆంధ్రులకు చాల అన్యాయం అఖిల భారతసమస్య అయినా ముఖ్యంగా మద్రాసు రాష్ట్రమునకు సంబంధించిన సమస్య ఇది కనుక ఆయన ఈ సమస్యా పరిష్కారమునకు బాధ్యత వహించాలని స్వామి సీతారాం ప్రకటనలో అన్నారు

కొరియా యుద్ధ విరమణ పరిశీలక సంఘములో రష్యా స్థానం

షరతును కమ్యూనిస్టులు వదులుకున్నట్లు సూచన

టోక్యో, మే 7: కొరియా యుద్ధ విరమణను పరిశీలించే తటస్థరాజ్యాల సంఘంలో రష్యా ఉండాలన్న షరతును ఉపసంహరించుకు నేందుకు కమ్యూనిస్టులు అంగీకరించారని తెలుస్తోన్న యుద్ధ విరమణ ఒప్పందానికి ప్రధాన ప్రతిబంధకాలు గానున్న అంశాల్లో ఇది ఒకటి

ఉభయపక్షాల ప్రధాన ప్రతినిధులు జరిపిన రహస్య సంప్రదింపుల్లో కమ్యూనిస్టులు ఈ సౌకర్యం ఇచ్చారని పాన్ ముంజాన్‌నుంచి వెలువడ్డ ప్రకటన తెలుపుతున్నది.

ఈ కమ్యూనిస్టుల ఉపసంహరణ, మిత్రరాజ్యాలు తమ కనీస షరతులను ప్రతిపాదించినప్పటికీ, వాటికి తిగ్గిలచ్చేది లేదనీ మిత్రరాజ్య సర్వసేనాని రిడ్జివే నేడు ప్రకటించిన తరవాతనే వచ్చినది

ముఖ్య ప్రతినిధుల సమావేశం మిత్రరాజ్యాల కొత్త షరతులమీద జరిగింది ఈ షరతులన్నిటినీ కలిసి కమ్యూనిస్టులు ఆమోదించాలని మిత్రరాజ్యాలు ప్రతిపాదించినవి

జనరల్ రిడ్జివే ప్రకటన

టోకియో, మే 7 కొరియాలో యుద్ధవిరమణ వ్యవహారాన్ని గూర్చి రహస్యంగా జరుగుతున్న సమాలోచనలను గూర్చి నేడు తాను పూనిన మాటాన్ని విరమించి సమితి సుప్రీం కమాండరు జనరల్ రిడ్జివే, కమ్యూనిస్టులు సమితివారి ముందుపుంచిన కొత్త ప్రతిపాదనలను గూడా తిరస్కరించినట్లు వెల్లడిచేశారు ఈ ప్రతిపాదనలకు మించి సమితి ఇంకా ఎంతమాత్రం తగ్గదని గూడా ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేశారు

కొరియా యుద్ధవిరమణను సాధించడానికి సమితి ఇంతకుమించి పోవడం అసాధ్యం ఇక కొరియాలో శాంతి స్థాపనకు సంబంధించిన బాధ్యతి అంతాగూడా కమ్యూనిస్టుల మీద పడే వున్న

దీర్ఘకాలం ఉపయోగపడే టూత్ బ్రష్ పరిశుభ్రమైన కంటెయినర్‌లో



You're Right WITH A Brite TOOTH — BRUSH and The Brite JUNIOR

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
శాక్ అండ్ కో లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు.
తయారు చేసినది:
బ్రైట్ బ్రదర్స్, లిమిటెడ్,
టార్డియో, బొంబాయి 7

టెండరు నోటీసు

16-5-52 తేదీ సాయంకాలం, 6 ఘంటలకు ఇందులో కనిపించినగాను, డిపాజిట్లు చెల్లించి, సీలు చేయబడిన టెండర్లను మాత్రం దిగువ పంతికము చేయబడినవారిచే అంగీకరింపబడును రామలమ్మ దేవాలయమునుండి పురత్త మకము పనుల వంపకము పెట్టుబడిపెట్టు చేయుటకు గాను ఎస్టిమేటు మొత్తము రు 4600/-లు. డిపాజిట్ రు 230/- ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) కె చిన్నహనుమంతిప్ప,
చైర్మన్ ప్రెసిడెంటు
కుంచాయితీబోర్డు, విడపనకల్లు 5-5-52

ప్రకటన

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

దిందుమూలముగ తెలియ చేయునదేమనగా కెం MDB 566దు గల ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటువారి జీపు తే 15-5-1952ది సాయంత్రం 8 గంటలకు నెల్లూరు పవర్ హౌస్ అవరణమునందు వేలము చేయబడును వివరములకు "అసిస్టెంటు ఇంజనీరు, (సివిల్), గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, పోవూరు పోస్టు, (నెల్లూరు జిల్లా)"కు వ్రాయండి.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
టి యల్ పి (వార్తు) సర్కిల్,
కాళేరు RS, పోస్టు, 29 4-1952

ది యునైటెడ్ మిల్స్ లిమిటెడ్

నోటీసు

ది యునైటెడ్ మిల్సు, లిమిటెడ్ మేము ట్రాన్సఫరు పుస్తకములు 3-6-52 పోమవారమునుండి, 20-6 52 శుక్రవారం వరకు ఉండు దినములు కలుపుకు మూసి యుంచబడునని ఇందు మూలముగ నోటీసు ఇవ్వడమైనది

బోర్డు ఉత్తరువున,
అగర్వాల్ అండ్ కో,
బొంబాయి, తే 2-5-52. ఏజంట్లు

విద్యాలయాల వార్షికోత్సవాలు

కాకినాడ

పురపాలకసంఘ బాలికోన్నతి పాఠశాల చతుర్థవార్షికోత్సవము ఏప్రిల్ 17 వ పాఠశాల మూతిన ధిక్షవములో శ్రీ ఎమ్ సత్యనారాయణరావు, జిల్లా కలెక్టరు గారి పర్యవేక్షణ అనిస్టెంటు, గారి అధ్యక్షతక్రింద జరిగినది శ్రీమతి ఎమ్ లీలావతి సత్యనారాయణగారు అటలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ అధరాపురపు హనుమంతరావు గారు పాఠశాల అభివృద్ధిని సరించిన నివేదిక చదివారు. వినోదప్రదర్శనముల అనంతరం కార్యక్రమము ముగిసినది

డాక్టరు వి ఆర్ హరి, మ్యూనిసిపలు కౌన్సిలరుగారి అధ్యక్షతక్రింద గాంధీనగరం మ్యునిసిపలు మిడిల్ స్కూలు ప్రథమ వార్షికోత్సవము ఏప్రిల్ 11 వ తేదీ సాయంత్రం జరిగినది ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి సత్యనారాయణమూర్తిగారు నివేదిక సమర్పించారు బాలు, బాలికలు వినోద ప్రదర్శనములతో కార్యక్రమము జయప్రదంగా ముగిసింది

రాజమండ్రి

మునిసిపల్ హైస్కూలు పాత విద్యార్థి సంఘ వార్షికోత్సవము ఏప్రిల్ 11 వ శ్రీ దామెర్ల వెంకటరావుగారి అధ్యక్షతక్రింద జరిగినది శ్రీ మాదిరెడ్డి వాసుదేవరావుగార్కి సుధుఖాజ ఖద్దరు బోధకులు బహూకరణ జరిగింది నాటకములు విచిత్రవేషాలు ఉపన్యాసములు జరిగినవి. జరిగిన ఎన్నికలలో కాసనధ్యక్షులుగా ఎన్నికైన యీ స్కూలు పాతవిద్యార్థులు గౌరవనీయులైన డాక్టర్ మల్లవరపు వెంకటకృష్ణారావు (విద్యామంత్రి) దామెర్ల వెంకట్రావు యం యల్ సి వీరుకొండి వెంకటరావురావు యం యల్. వీ గార్లను అభినందిస్తూ తీర్మానించారు శ్రీ దామెర్ల వెంకటరావుగారు అధ్యక్షులుగానూ శ్రీ మైలవరపు వెంకటశాస్త్రి అడ్వకేటు ఉపాధ్యక్షులుగానూ నూతన కార్యవర్గము ఎన్నుకోబడింది. జాతీయ గీతగానముతో సభా కార్యము ముగిసినది

అతికావల్లి

కవరపాలెం హైస్కూలు వార్షిక సభ ఏప్రిల్ 22 వ మునిసిపల్ కమీషనరు శ్రీ సి కె సుబ్బయ్యచౌదరిగారి అధ్యక్షతన జరిగెను చెయిర్మన్ శ్రీ దాడి బోగలింగంగారు ప్రారంభోపన్యాసం చేస్తూ, వి జా సం దొడ్డి లో మ్యునిసిపల్ భవనం కట్టేవరకు అద్దె భవనంలో వుండక తప్పదని అన్నారు మ్యునిసిపల్ కవున్సిలర్ మూరిశెట్టి జగ్గయ్యగారు వుపన్యసిస్తూ, యీ బాటి బాలబాలికలకు తెలుగు చేతిపాటలు, రాజ్యాంగ పరిజ్ఞానము కావాలదురని, యింతవరకు ప్రభుత్వం విద్యావిధానం మార్చకపోవడం శోచనీయమని విమర్శించారు. శ్రీ చుక్కా అక్కారావుగారు విద్యార్థులు రాజకీయాలలో దృష్టి పెడితే చెడిపోతారని అన్నారు

తెనాలి

తెనాలి తాలూకా బ్రాంచి హైస్కూలు వార్షికోత్సవము-ఏప్రిల్ 27 సాయంకాలం జనాబ్ జబ్బార్ సాహెబు (హజ్జడ్డి) గారి అధ్యక్షతన జరిగినది యస్ ఎ ప్రకాశరావు (హెడ్‌మాష్టరు) గారు నివేదిక సమర్పించినదిన శ్రీ భాగవతుల వెంకటరామశాస్త్రి (తాలూకా హైస్కూలుకమిటీ సహాయ కార్యదర్శి) గారు స్కూలులో అటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టిరి

పాటకచ్చేరి జాతీయ ప్రదర్శనాలు జరిగినవి (స్వ వి)

గుంటూరు

హిందూ కాలేజి హైస్కూలు పాత విద్యార్థి సంఘ సమావేశం, ఏప్రిల్ 20వ తేదీన ఏకా దండయ్య పంతులుగారి హాలులో బైభవంగా జరుపబడినది ఉదయం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి సాయంత్రం బహుమతులు పంచిపెట్టిరి

హాయంత్రం దొర్వల కోధిశాస్త్రి శాస్త్రిగారి అధ్యక్షతన సభజరిగినది హిందూ కళాశాల కమిటీ తిరుపుర కమిటీ అన్నంరాజు సీతాపతిరావు గారు విద్యావంస్థ చరిత్రను సింహావలోకనం చేస్తూ, కడు లీన స్థితి నుండి ప్రారంభిమై 10 లక్షల ఆస్తి సంపాదించుకొన్నదని, ఆంధ్ర జిల్లాలలో యింత విద్యార్థుల సంఖ్యగల సంస్థ లేదని అన్నారు అయినా అన్ని వసతులు జాస్తాయని చెప్పుటకు వీలు లేదు ముఖ్యం హాస్టలు పూర్తయం పూర్తిగాలేదు త్వరలో యీ లోటు తీరునని ఆశిస్తున్నాము,అని అన్నారు పాత విద్యార్థులకు, హెడ్మాస్టర్ తెలికచర్ల ప్రకాశంగారి తిరుపుర పూర్తారా ధాకృష్ణ మూర్తి గారు స్వాగతం చెప్పారు

హిందూ కాలేజి హైస్కూలు మాజేటి గురవయ్య హైస్కూలుకు కలిపి ఒక పాత విద్యార్థి సంఘముండాలని తీర్మానించారు పాత విద్యార్థి సంఘం తిరుపున 4 వేల రూ ల విరాళమిచ్చినట్లే, మే నెల మొదటి కమిటీలో 5 గురు ప్రతినిధులను ఉంచుటకు పాత విద్యార్థి సంఘమునకు అవకాశమిస్తూ తీర్మానించారు. రాబోవు పండిరమునకు, పాతవిద్యార్థి సంఘానికి వడివల్లి పరమేశ్వరరావు గారిని అధ్యక్షులుగను, జూపూడి నారాయణరావు గారిని ఉపాధ్యక్షులుగను, యీమధ్య విద్యావాధంగారిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

కడప జిల్లాలో క్షామనివారణ కృషి

జిల్లా కలెక్టరు సమీక్ష

కడప, మే 2: కడపజిల్లాలో క్షామ నివారణకు యింతవరకు జరిగిన కృషిని జిల్లా కలెక్టరు జేమ్సు, జిల్లా ఆహారోత్పత్తి సంఘసమావేశంలో సమీక్షిస్తూ యిలా తెలియజేశారు:

"ఈ జిల్లాలో క్షామనివారణకు గాను పంపబడిన మూడు సైనిక పటాలములు, తీవ్రక్షామానికి గురియైన రాయచోటి, రాజంపేట, పులివెందుల తాలూకాలలో పని చేస్తున్నవి ఇంతే కరకూ, రాయచోటి తాలూకాలో 2 మంచినీటి బావులు, రాజంపేటలో 3 మంచినీటి బావులు లోతు చేయబడినవి ఎనిమిది మిలిటరీ నీటి పరఫరా ట్రక్కులు, 5 సివిల్ సప్లయిస్ లారీలు కరవు ప్రాంతాలలో నీటిని పంపకం చేస్తున్నాయి మిలిటరీవారు 84 గాలన్ల నీరుపట్టే 150 పీపాలను ఈ జిల్లాకు సరయి చేశారు ఈ పీపాలలో బండ్లమీద నీరు పరఫరా చేయబడుతోంది

వైద్యపరీక్షలు నిమిత్తం ప్రభుత్వం మూడు సంచార వైద్యశకటాలను మంజూరు చేసింది వీటిలో రెండు యీవారకే యిక్కడికి వచ్చాయి. ఈ రెంటినీ రాయచోటి తాలూకాకు పంపడమైంది మూడవ వైద్య శకటాన్ని బద్వేలు తాలూకాకు పంపుతారు

బావుల పబ్లిక్ క్రింద యిచ్చిన ఋణాల వసూళ్ళను, అద్దె కొనగోలు పద్ధతిక్రింద కాలపేసిన వసూళ్ళను ఒక సంవత్సరంపాటుగా వాయిదా వేసింది. జీవనభృతి ఋణాలస్కీము, ఇరిగేషన్ బావుల లోతుచేసుకోవడానికి వడ్డీ లేకుండా యిచ్చే ఋణాల స్కీము, 1952-53 సం॥రమునకు గూడా పొడిగింపబడింది ఇంతవరకూ జీవనభృతి ఋణాలక్రింద 146530 రూ లు పంపిణీ చేయబడింది బావుల మరమ్మతులు చేసుకోవడానికి 128400 రూ లు, మిగతా పనులకు 86200 రూ లు రైతులకు యివ్వబడింది కూలీలకు పనికల్పించేందుకు 49 రెగ్యులర్ రోడ్డుపనులు, 10 క్షామనివారణ పనులు మంజూరు చేయబడినవి పని మార్చి నెలాఖరు వరకు జరిగింది రోడ్డుపనులకు 7 52 లక్షల రూ లు, మిగతా క్షామనివారణ పనులకు 1 26 లక్షలు ఖర్చుచేశారు ఇంకా 53 పథకాల కార్యక్రమాలు మంజూరు చేయబడినవి ఇప్పటికు సాగుతున్న 89 పనులలో రోజూ 4800 కార్మికులు పనిచేస్తున్నారు.

కార్మికులందరికీ పనికల్పించేందుకు 16 12 లక్షల రూ ల ఖర్చుతో ఇంకా 15 రోడ్డుపనులను ప్రారంభించ వలసిన ఆవశ్యకత ఉన్నది ఇవేగాక పనులు తాలూకా దినుసు పనిలేక ప్రాజెక్టులో రోజూ 3 వేల మంది కూలీలు పని చేస్తున్నారు. గోపేరు ప్రాజెక్టులో రోజూ 200 మంది పని చేస్తున్నారు.

ఇరిగేషన్ పనులను సరించి కలెక్టరుగారిలా చెప్పారు:

పనిలేని కూలీలకు పనికల్పించేందుకు కర్నూలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు 38 పి డబ్ల్యు డి చెరువులగట్లను చాలా ఎతుకు పెంచ నిర్ణయించారు ఇందు 120 వేల రు ల ఖర్చవుతుంది రోజూ 2400 మంది కూలీలకు పని లభిస్తుంది సిద్ధవటం, రాజంపేట తాలూకాలలో 11 పి డబ్ల్యు డి చెరువుల మరమ్మతు పనులలో రోజూ 800 కూలీలు పని చేస్తున్నారు. 1951-52 లో 10 90 లక్షల రూ ల ఖర్చుతో 217 మైనరు ఇరిగేషన్ల మరమ్మతులు ప్రారంభింపబడినవి ఇందులో 109 పనులు పూర్తి అయినవి ఇంకా 117 పనులు జరుగుతున్నవి కూలీలకు పని కల్పించేందుకు చెరువుగట్లను 1 అడుగుఎత్తు 2 అడుగుల వెడల్పు పెంచాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది రాయచోటి తాలూకాలో 97 వేల రూ. వ్యయం అంచనా వేయబడిన 87 పనులను మంజూరు చేసింది కమలాపురం సబ్ తాలూకాలో 12200 రు ల ఖర్చు అంచనా వేసిన 8 పనులు మంజూరుచేయబడినవి.

వృద్ధులకు కళ్ళు ఉత్పిగినవారికి పిల్లలకు స్త్రీలకు మొత్తం రోజూ 62989 మందికి జీవనాధారంగా జిల్లాలో 258 గంజి కేంద్రాలు పని చేస్తున్నవి ఇంకా రాయచోటి తాలూకాలో 80, ప్రొద్దుటూరు తాలూకాలో 8 కేంద్రాలు యేర్పాటుచేయ వలయాము"

తిరుచిరాపల్లి కలెక్టరు 400 చీరలు, 800 జతల రోకలులు 20 టన్నుల బియ్యము, ఒక వాగనుగడ్డి, 3 వేల చాపలు, వి రాళం గా పంపారని, యిని, రాయచోటి, రాజంపేట, బద్వేలు తాలూకాలో క్షామ పీడితులకు పంపబడినవని చెప్పారు.

అటవీశాఖవారు కోసిపోసుచేసి 10½ టన్నులగడ్డి రాయచోటి తాలూకా రైతులకు చౌక ధరలకు అమ్మబడినది, కర్నూలు జిల్లాకు 400 టన్నుల కొండగడ్డి త్వరలో రానున్నదని కలెక్టరు చెల్లడించారు. (స్వ వి)

ఉరవకొండ సబ్ తాలూకాలో

గంజి కేంద్రాలు

అనిమిత్యాల, మే 5: శ్రీ అనిమిశెట్టి పశుపతిగారు ఇలా వ్రాయుచున్నారు ఉరవకొండ సబ్ తాలూకాలో యింతవరకు ప్రభుత్వంవారు 30 గంజి కేంద్రాలను ప్రారంభించారు వాటిలో ఒకపూట మాత్రమే గంజి పోస్తున్నారు. ఆకలిగొన్నవారికి ఆగంజి ఏమాత్రమూ ఆకలి తీర్చుటలేదు చేయుటకు పని లేని ధృఢకాయులకు గంజిపోయుట లేదు వారి అవస్థ దుర్భరముగా యున్నది ప్రజలస్థితి యిట్లుండగా పశువులకు మేసుకు అను వ్యాధివచ్చి పెక్కు పశువులు చనిపోయినవి పశువులను కొనుటకై రైతులు పెటుకొన్న తకావి ఋణాలు మంజూరు చేయు విషయములో స్థానిక ఉద్యోగస్థులు ఏ మాత్రమును జాగ్రత్త తీసుకొనుట లేదు గంజి కేంద్రములలో రెండు పూటలా గంజి పోయుటకును, కూలీలకు కూలి పనులు కల్పించుటకును తేకావిలు మంజూరు చేయుటకు క్రింది ఉద్యోగస్థులు చక్రమముగా పని చేయుటకును పై అధికారులు తీక్షణదర్శ తీసుకొన వలయును

తిరుత్తని తాలూకాలో

క్షామనివారణ పనులు

తిరుత్తని, ఏప్రిల్ 26: ఈ తాలూకా క్షామనివారణ సంఘాధ్యక్షులు చిత్తూరుజిల్లాబోర్డు సభ్యుడు పి గోపాలరెడ్డిగారు యిట్లు వ్రాశారు: ఈ తాలూకాలో కలపునివారణ కార్యక్రమములద్వారా దీనప్రజలు నిజముగా ఒక్కపూట తిండితోనైనను తృప్తిపడుచుండుటలేదని చెప్పవలసి వచ్చినందులకు మిగుల చింతిల్లుచున్నాను దీన ప్రజలకు తక్కువ ఋణములు అందుటలేదు ఇవి త్వరగా సక్రమంగా అందునట్లు చేయవలెను, రోజుకు గంజి కేంద్రముల పెటకలవీయుండగా యింతవరకు ఆ లెక్కను అందుకొనకుండ తికమకలు పడుచుండుట విచారణీయమైయున్నది పెట్టెవ కొన్ని కేంద్రములు మనుష్యసంచారము లేనిచోట్ల వ్యక్తిగతాభిప్రాయములతో పెట్టి పడుపడుచున్నవనెడి ప్రవాదము వినవచ్చుచున్నది అధికారులత్యంత శ్రద్ధతీసికొని అవసరమగు చోట్ల నిట్టి లోపము యేర్పాటు చేయవలెను పంచాయతీబోర్డుఉన్నచోట గంజి కేంద్రముల నిర్వహణ బాధ్యతలను ఆ బోర్డువారికి అప్పగించి పంచాయతీబోర్డు ద్రవ్యము నుండిగూడ నెలకు రూ. 80/-ల వంతున గంజివంటకము, పంపకములు క్రింద ఖర్చు చేసి కొనునట్లును, డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లు కేంద్రముల తనిఖీ చేయునట్లును ఏర్పాటు చేయుట ఉత్తమముగా నుండును కలపునివలన పనివంట చేసి చక్రమముగా పాగింప జేయవలెను ఆహారోత్పత్తి శాఖ కార్యక్రమములూడ క్షామనివారణమునకు దోహదమగునట్లు చేయవలెను ఈ తాలూకాలో చెలుపులు వర్గారాల మరమ్మతు కార్యములు డిప్యూటీకలెక్టరు వారి ద్వారా చేపాగింపవలెను.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు వసూళ్లు

ఎలమర్రు గ్రామస్థుల విరాళం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కాయల సీమ క్షామ నివారణ కమిటీ నిధికి గుడివాడతాలూకా యలమర్రు గ్రామస్థులు వసూలుచేసి తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘానికి యిచ్చిన వైకం 278, లు శ్రీ చలసాని పూర్ణచంద్రశేఖరరావుగారి ద్వారా యీ కార్యాలయమునకు చేరినది యీ సొమ్మును శ్రీ కళా వెంకటరావుగార్కి పెక్కుద్వారా పంపడమైనది

శ్రీ కొడాలి వెంకటరత్నం 40, బొప్పనవెంకట కృష్ణారావు 25, వని కళ్ళ వేదవెంకట్రామయ్య గద్దె సుబ్బయ్యజాయంటు ధాన్యం ఫ్యాక్టరీ 25, కొడాలి భీమయ్య 20, కొడాలి సూర్యప్రకాశరావు 20, సుంకర వెంకయ్య 15, మండిన శ్రీరామమూర్తి 15, చలపాని పూర్ణ చంద్రశేఖరరావు 10, కొడాలి వీరరాఘవయ్య 10, మైనేని సత్యనారాయణ 10, కొడాలి పట్టాభి రామయ్య 10, కొణమోహనరావు 10, శిరిపురపు చిన వెంకటరత్నం 10, కొడాలి అంజయ్య 5, కెరుకూరి బ్రహ్మయ్య 5, బాదిళ్ళ సత్యనారాయణ 5, కోపేరు వీరభద్రయ్య 5, కెరుకూరి కోటి వాడ్రి 5, కొడాలి యీశ్వరరావు 5, కాజలక్ష్మణరావు 5, కొడాలి వెంకట్రామయ్య 5, శ్రీ సుమ్మడి పిచ్చయ్య 5, కెరుకూరి మధుసూధనరావు 5, సుమ్మడి వీరభద్రయ్య 5, గరికపెళ్ళ సత్యనారాయణ 5, గద్దె వెంకట్రామయ్య 5, అట్లూరి మద్దిరామయ్య 5, కోపేరు రాఘవయ్య 5, కెరుకూరి అప్పయ్య 5, సుమ్మడి బాపయ్య అన్నె ప్రకాశరావుగారు జాయింటుకొట్టు 5, సుంకర లక్ష్మయ్య 5, పదికళ్ళ రత్తయ్య 5, సుంకర రంగయ్య 5, పదికళ్ళ ఆదినారాయణ 5, శిరిపురపు నీతయ్య 5, కెరుకూరి వెంకటేశ్వరరావు 5, కోపేరు హనుమయ్య 5, పడ్డె పున్నయ్య 3, వీరపనేని తాతయ్య 3, నిమ్మగడ్డ బ్రహ్మయ్య 3, కెరుకూరి సూరయ్య 2, శిరిపురపు చినత్యినారాయణ 2, సూరపనేని వీరభద్రయ్య 2, పడ్డె వీరభద్రయ్య 2, సుంకర ప్రభాకరావు 2, సుంకర పెదనత్తయ్య 2, కెరుకూరి బాలేశ్వరరావు 1, సుమ్మడి రామకోటయ్య 1, మూలబ్బారి జనార్దనరావు 1, సూరపనేని కుటుంబరావు 1, పడ్డె నారాయణరావు 1, గరికపెళ్ళ బసవయ్యార్జయ్య 1, సుమ్మడి రామయ్య 1, మూలబ్బారి వెంకట్రామయ్య 1, కెరుకూరి రామకోటయ్య 1, కోపేరు వెంకటరత్నం 1, జలూరి వీరభద్రరావు 1, గద్దె బసవయ్య 1, శిరిపురపు రాఘవయ్య 1, కోగంటి శేషయ్య 1, పల్లాన్ [illegible] 1, కొల్లి కోటేశ్వరరావు 1, వీరమాచనేని సత్యనారాయణ 1, శ్రీపతి విశ్వపతిశర్మ 1, శిరిపురపు శాతయ్య 1, కెరుకూరి సత్యం 0-8-0, సుంకరచిన వీరయ్య 0-8-0. మొత్తం 278-0 0

ఆర్. యస్ యస్. వారికృషి

చీరాల మే 1: చీరాల మ్యునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పూటుకూరి ఉపేంద్ర గుప్తగారి అధ్యక్షతన కాస్త్రీయ స్వయం సేవాసమితివారి ఆధిపత్యమున నిన్న పొయంకాలము ఈ పూరి పురపాలక శాలికోన్నత పాఠశాలలో గొప్ప బహిరంగసభ జరిగినది

సంఘ అధికారులు పారం శాయల సీమ పల్నాడు క్షామ ప్రాంతములలో పర్యటించి వచ్చిన శ్రీ బండారు సదాశివరావుగారు వారు చూచిన క్షామ దుర్భర పరిస్థితులు వివరించారు

అధ్యక్షులు సమితి సభ్యుల స్వార్థరహిత పేదను కొనియాడి పురవాసులను సమితివారికి ప్రోత్సాహ మివ్వమని కోరారు స్థానికసంఘ ప్రచారకులు శ్రీ బొడ్డుపెద్ద సరీంద్రబాధుగారు ఈ పూరిలో విరాళములు వెయ్యి రూ పాయలు, 8 బస్తాల ధాన్యము, కొన్ని మూతిన వస్త్రములు వసూలు చేసితిమని అది చాలా స్వల్పమనియు పురవాసులు ఇంకను ఎక్కువగా సహాయము చేయవలెనని విజ్ఞప్తి చేశారు. సభలో కొందరు విరళములు సూతిన వస్త్రములు యిచ్చారు

దేవరపల్లి, కళ్ళంవారిపాలెం గ్రామస్థుల విరాళం

శాస్త్రి వక్యక్షామనివారణ సంఘ కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావు గారు, కొత్తాధికారి శ్రీ కె. మద్దునూరి రావుగారు విరాళాలు సేకరించుటకు కొవ్వాడతాలూకా దేవరపల్లి, కళ్ళంవారి పాలెం గ్రామాలలో యీ నెల 2వ తేదీన పర్యటించినట్లు ఇచ్చిన విరాళాలు, ధాన్యం 18½ బస్తాలు రు. 20 విరాళాలువచ్చినవి.

వివరములు:

పోపూరి సత్యనారాయణ 1 బస్తా, జొన్నల ప్రభాకరెడ్డిగారు 1½, పోపూరి సరసింహారావు 1, పోపూరి పాపకాలు 1, పోపూరి సీతారామాంజనేయులు 1, పోన్నూరి వేమారెడ్డి 1, మద్దాలి రామచంద్రరావు 1, పోపూరి వెంకటనారాయణ ½, భీమవరపు వెంకటసుబ్బారెడ్డి ½, పేకు జగన్నాథరావు ½, పేకు పూర్ణచంద్రరావు ½, పోపూరి సత్యనారాయణరావు ½, జంగా వెంకటచలం రెడ్డి ½, కొల్లి కోటిరెడ్డి ½, భీమవరపు పరకుకామిరెడ్డి ½, భీమవరపు చిన్నబసిరెడ్డి ½, వీరాల కోటివీరయ్యగారు ½, ఎరికలరెడ్డి అమ్మిరెడ్డి ½, సుర్రెడ్డి వీరారెడ్డి 1, చిమటాల భద్రకోటయ్య ½, కృష్ణారెడ్డి ½ బస్తా మొత్తం 18½ బస్తాలధాన్యం, రూ 20-0-0 లు విరాళాలుగా ఇచ్చినారు.

కృష్ణామండల వేదవిద్వత్సభలు

సంతాన నిరోధ ప్రచారంపై నిశిత విమర్శ

అవనిగడ్డ, ఏప్రిల్ 30: దిరికాలూకా అవనిగడ్డ గ్రామంలో ఏప్రిల్ 25 నుండి 29 తేదీలలో కృష్ణామండల వేదవిద్వత్ ప్రకర్షక మహాసభ, గుంటూరు జిల్లా ఆరేపల్లి గ్రామములో స్థాపింపబడిన పాంగళ వేదవిద్వత్ మహాసభ శ్రీ కళాకరజయంత్యుత్సవములు సైభవముగా జరుపబడినవి ఈ సభలకు ఆంధ్రదేశమంతలోని పలువురు వేదవిద్వద్వరేణ్యులు విచ్చేసిరి పలువురు పండితులు ప్రాచ్య కౌలమునలో వేదశాస్త్రప్రశస్త్యమును ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వేదవిద్యను పునర్జీవింపజేయవలసినదనవసరమును వివరించి వక్తలు ఉపన్యసించినవి వేదకాలంగా ఆరాధన చేయడం ద్వారా ప్రస్తుతము జీవనంలో వ్యాపించియున్న క్షామమును, నీటికరువు మున్నగు ఉత్పాతములను నివారించవచ్చునని ప్రాచీన శాస్త్రాల ఆధారంతో నిరూపించారు (ప్రస్తుతం దేశములో ఆహారకొరత నివారణకు కొందరు ప్రచారము చేయుచున్న ప్రకృతి విరుద్ధమగు సంతాన నిరోధమును మున్నగు కృత్రిమ విధానాలను తీవ్రంగా ఖండించారు. వేదశాస్త్రాల ఆచరణ పద్ధతులకు ఇవ్వడం వేదవిద్యానుష్ఠానపద్ధతుల శీలము, పత్నీ నిరతి, నిష్కామకర్మ, త్యాగబుద్ధి మున్నగు సద్గుణాలపై ఆధారపడియున్నదని, వేదాధ్యాయపుశెల్లుడు, ఈ అక్షయపాథపకు అవిరళ కృషి చెయ్యాలని హెచ్చరించారు. వేద విద్య పూర్వపు ఔన్నత్యాన్ని పొందటానికి తీసుకొనదగిన పద్ధతులను కూర్చి పలువురి సూచనలు చర్చింపబడెను వేదవిద్యలో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతాపత్రములు పట్టాజమలు ఒసగబడెను అవనిగడ్డ వాస్తవ్యుల ఆర్థిక సహాయ సహకారాలతో ఈసభలు జయప్రదముగ జరుపబడినవి. (ప వి.)

పెట్టిబలిజ విద్యార్థులకు సహాయం

8 వ ఫారమును, అంతకు పై క్లాసులను చదువబోవు వేదవిద్యార్థులు 1952-53 సంవత్సరమునకు సంఘసహాయ్యమును కోరదలచినయెడల సంఘము వల్ల నడపబడు కౌబడు దరఖాస్తు ఫారములపై తమ దరఖాస్తులను వార్షిక సభ్యులందును, కార్యనిర్వాహక సంఘ సభ్యులందును, కార్యనిర్వాహక సంఘ సభ్యులు ప్రవేశపెట్టబోవు తీర్మానములను ఎజండాలో చేర్చుటకు ఈ సంవత్సరం మే నెలాఖరులోగా తూర్పు పడమర గోదావరి కృష్ణాజిల్లా పెట్టి బలిజసంఘ కార్యస్థానమునకు బోపడ పక్షం పంపవలెనని గౌరవ కార్యదర్శి కడుగుంటాడి సూర్యనారాయణగారు తెలుపుచున్నారు.

లారీక్రింద పడిన బాలుని దుర్మరణం

రాజమండ్రి మే 1: స్థానిక క్రిస్టింగు ప్రెస్ పొరుగుటణ శ్రీ నడింపెద్దు మల్లయ్యగారి కూమారుడు వీరకోటయ్య అనే 8 సం. కాలుడు నిన్న సాయంత్రము 5 గంటలకు కాలేజు నుంచి ఐ యల్ టి డి కంపెనికి పోగాకు చేర్చు చేరబట్టిన యున్న బరువులారీ క్రిందపడి దుర్మరణము పాలయినాడు. లారీడ్రయవరే తనకు కాపాలీసు స్టేషనులో రిపోర్టు చేసినట్లును పోలీసు 1 బస్సు శ్రీ నవనారాయణ చేయుచున్నట్లు తెలియుచున్నది (స్వ వి)

కళ్ళంవారి పాలెంలో 6 బస్తాలధాన్యం విరాళాలువచ్చినవి

కళ్ళం పాంబరెడ్డి 1 బస్తా, బద్దిగం బసివిరెడ్డి 1, కళ్ళం చినపున్నారెడ్డి ½ కళ్ళం పెదపున్నారెడ్డి ½, కళ్ళం లక్ష్మారెడ్డిపమానుడు పాంబిరెడ్డి ½, పాములపాటి బసివిరెడ్డి ½, జొన్నల రామిరెడ్డి ½ బస్తా.

8 5-52 వ తేదీ రాత్రి 8 గంటలకు కొండవలి లో ఐక్య క్షామనివారణ సంఘం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో, రాష్ట్ర ఐక్యక్షామనివారణ సంఘం కార్యదర్శిగారు రాయలసీమలో తలెత్తిన క్షామపరిస్థితులను వివరించారు ప్రాజెక్టులు నిర్మించినట్లయితే ఈ జాడు యీ కష్టములు వచ్చివుండవు లేదనీ, కాబట్టి ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని వివరించారు

బహిరంగసభలో ముండ్రు ద్వారా వచ్చినవి విరాళాలు మొత్తం రు 61-9 8

విజయవాడ పట్టణ హిందూ హైస్కూలు విద్యార్థులు 1 బస్తాబియ్యం, 13 జతలబట్టలు ఐక్య క్షామనివారణ నిధికి విరాళాలుగా యిచ్చారు

తాడేపల్లి ప్రజల విరాళాలు

కాలసుబ్బరాయుడు రు 10, పి వి కేసన్న 5, జ పి. వెంకటసుబ్బయ్య 5, డి పి నారాయణరెడ్డి 5, వి. రామప్రసాద్ నాయుడు 5, లింగుట్టి పెద్దరంగప్ప 5, జ త్రినాథరావు 5, యం. సుబ్బరాయుడు 3, మొలకతల్లి నారాయణరెడ్డి 5, పి నారాయణరెడ్డి 4, యిరుదులపల్లి సుబ్బారెడ్డి 5, పి సి సుబ్బరాయుడు 5, యం పాపయ్య 3, యం పంచకర్తురంగారెడ్డి 15, ఎ ఎస్ పి ఖాదింసాహెబ్ 10, చింతా నరసింహారెడ్డి 5, పి. వెంకటస్వామి 5, పి కామగోవిందప్ప 5, పయ్యావద్ అహమ్మద్ 3, ఆర్ రామదాసు 1, రుద్రప్ప 1, రెడ్డి సుబయ్య 1, ఎ. నాద సాహెబ్ 3, యం రామయ్య నాయుడు 3, ఎ. సుబయ్య 1, చింతా వెంకటనరసింహారెడ్డి 1, బి ఎస్ రాజయ్యర్ 3 తమ మొత్తంవసూలు చేసినవి పూపిరెడ్డిగార్లు

బందరు లైసెన్సు డిపోలలో బియ్యపు అమ్మకాలు

పూర్తిగా పడిపోయినవి

బందరు, మే 5: ఈ పట్టణంలో 13-4-52 వ తేదీనుండి బియ్యంధరలు పెంచినప్పటి నుండి లైసెన్సు డిపోలలోని అమ్మకాలు పడిపోయినాయి వారానికి 150 టన్నుల బియ్యం అమ్మకం కావలసి యుండగా 19-4-52 తేదీ అంతమైన వారానికి 29 టన్నులు, 26-4-52 తేదీవారానికి 18 టన్నులు, 3-5-52 తేదీ వారానికి 15 టన్నుల బియ్యం అమ్మబడినవి. డిపోలవారు అమ్మకాలు లేనందుకు ఖర్చులుకూడా గిట్టుటలేదని గగ్గోలు పెడుతున్నారు రైతులనుండి మిల్లులనుండి నిరసిగా తక్కువ ధరలకు వాడకందారులకు మేలురకం బియ్యం దొరకుటే అమ్మకాలు తగ్గుటకు కారణమని తెలుస్తున్నది (స్వ వి.)

టెండరు నోటీసు

గుంటూరు తాలూకా కలపాడు గ్రామ శ్రీ రామలింగేశ్వర కవస్థానం విమాన గోపురమునకు ఎ పి మేటు రు 1500-0-లకు టెండరు కోరుచున్నారు మే నేజింగ్ ట్రస్టీగారితో ది 10-5 52 తేదీలోపల [illegible] తెలుపుకొనవలయును

వెలగపూడి సీతారామయ్య,
మేనేజింగ్ ట్రస్టీ

ప్రకటన

జాక్లయింటు తుక్కులూరు కాపురస్తులు శ్రీ గోగినేని భాస్కరరావుగారిచ్చిన Instructions ప్రకారం యిందు మూలముగా తెలియజేయు నదేమనగా—

జాక్లయింటు తండ్రి గోగినేని వెంకటరత్నం జాక్లయింటు అనేని కాకెయ్యవలెనన్న దుర్దుద్దేశ్యంతో 2-5-52 తేదీ రాత్రి కోడాలి సూర్యనారాయణగారితోకల్సి గొడ్డలితో నరుకుదునని భయపెట్టి కొన్ని పాంపులు, తెల్లకాగితములు ఆడా బిల్లులం టించిన కాగితములమీద సంతకములు చేయించుకొన్నారు. అందుకు పదను సూర్యనారాయణ పాలితో పిక

గుర్రాలమ్మ చెర్వు మరమ్మతు

రెవెన్యూమంత్రికి శివారు యిర్పాడు గ్రామస్థుల విజ్ఞప్తి

పాటూరు, మే 2: మద్రాసు రెవిన్యూశాఖామాత్యులు మాణిక్య వేలు నాయకర్ గారు పొట్లూరు గంజికేంద్రమును దర్శించిన సందర్భములో పాటూరు శివారు యిర్పాడు గ్రామస్థులు రు. 4500-0-0 లు ఎస్టిమేటులో 80 ఎకరముల సాగు కాగల గుర్రాలమ్మ చెఱువును మరమ్మతు చేయించవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి సమర్పించారు. ప్రజలు 6 సంవత్సరముల ఆందోళనాఫలితముగా రు 4500-0-0 లకు ఎస్టిమేటు తయారై అమలు జరుగకుండా యింకా కాగితమురూపములో నున్నదని, వెంటనే యీ చెర్వు మరమ్మతులు పనిని కార్యరూపములో పెట్టించవలయునని మంత్రిగారికి విన్నవించారు. మంత్రి గారు యీ విజ్ఞప్తికి సమాధానము చెబుతూ యిటువంటి చిన్న చిన్న మైనరు ఇరిగేషను పనులు కరువుపనులుగా త్వరలో చేయించి ప్రజలయిబ్బందులు తీర్చవలె నని స్థానికాధికారులను హెచ్చరించి సపరివారముగా విందు కొండకు వెళ్ళారు.

మద్రాసు ప్రభుత్వము విద్యుచ్ఛక్తి శాఖ

టెండరు నోటీసు

1 సింహాచలమువద్ద కంట్రోల్ అండ్ రిపెయిర్ హౌస్ నిర్మించుటకు పిలువ బడి, కవరుపైన "Construction of a Control and Repair House at Simhachalam sub station - specification No C 487" అని వ్రాయబడి టెండరుదార్ల పేర్లతో పంపబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (ఉత్తరం), వాల్తేరు, ఆఫీసువద్ద తేది 31-5-1952 నా 8 గంటల వరకు తీసికొనబడును.

2 ప్లాన్లు, షెడ్యూలు వగైరాలతో స్పెసిఫికేషను కాపీలు, "P W III other remittances-receipts on account of Superintending Engineer, Transmission Line Construction (North), Visakhapatnam-Misce llaneous-State Madras-sales of specification." అను పేరు గల అకౌంటు రెసిప్టులో గానీ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో గాని అమ్మకపుపన్ను కలుపుకుని రు 5-1-8 (వాపసు చేయబడనిది) చెలించి ఆ చలానాచెర్చి దరఖాస్తు చేసి సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (ఉత్తరం) వాల్తేరు, ఆఫీసు వద్దనుంచి పొందవచ్చును. అమ్మకపు పన్ను చేరు 1-0-8 లకు (వాపసు చేయబడనిది) టెండరు నోటీసు, బిల్ ఆఫ్ క్వాంటిటీస్ కాపీలు మాత్రమే దినపు పంతకముగలవారివద్దనుంచి పొందవచ్చును.

3 డిపార్టుమెంటువారి ఫారములో గాని, పరైన తేదీలో పువ గాని పంపని టెండరు నిరాకరించబడును.

4. ఎటి కారణములు తెలుపకయే ఏ టెండరు గాని అన్ని టెండర్లను గాని నిరాకరించుటకును, టెండరులో తెల్పబడియున్న పనులసంఖ్యను ఇద్దరు లేక ఎక్కువమంది కంట్రాక్టర్లచే నిర్మింపబడునట్లు విభజించుటకును సూపరింటెండింగ్ ఇంజనీరు గారు హక్కును రిజర్వు చేసికొని యున్నారు.

టి కృష్ణస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్
(ఉత్తరం) సర్కిల్
వాల్తేరు ఆర్ యస్ ది 1-5-1952

మద్రాసు కార్పొరేషను వాటర్ వర్క్సు డిపార్టుమెంటు టెండరు నోటీసు

పోత ఇనుము నీటి సరఫరా పైపులు మరియు ఫిటింగులకు అనువైన బర్మా రిపైన్డులేక్ దానితో సమంగా నుంచి వ్యాపకలిగిన ఇతరమైన పిగ్ లెడ్ (Pig Lead) రేటన్నులు సరఫరా చేయుటకు టెండరులు మద్రాసు కార్పొరేషను కమీషనరు గారిచే ది 14-5 1952 బుధవారం నా 8 గంటల వరకు తీసుకొనబడును.

టెండరు, కంట్రాక్టు అమ్ము ఫారములు మద్రాసు చీఫ్ ఇంజనీరు గారి వద్ద నుండి పెట్టు 1 కు 2/- చెల్లించి పొందవచ్చును. ఈ మొత్తము వాపసు చేయబడదు. ఈ అమ్ము ఫారము టెండరు మాత్రమే గమనింపబడును.

బయానా క్రింద కార్పొరేషను ఖజానాలో రు 250/-లు సమర్పించి టెండరు తో పాటు దిగువ పంతకముగలవారివద్దనుంచి పొందవచ్చును.

3 డిపార్టుమెంటువారి ఫారములో గాని, పరైన తేదీలో పువ గాని పంపని టెండరు నిరాకరించబడును.

4. ఎటి కారణములు తెలుపకయే ఏ టెండరు గాని అన్ని టెండర్లను గాని నిరాకరించుటకును, టెండరులో తెల్పబడియున్న పనులసంఖ్యను ఇద్దరు లేక ఎక్కువమంది కంట్రాక్టర్లచే నిర్మింపబడునట్లు విభజించుటకును సూపరింటెండింగ్ ఇంజనీరు గారు హక్కును రిజర్వు చేసికొని యున్నారు.

టి కృష్ణస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్
(ఉత్తరం) సర్కిల్
వాల్తేరు ఆర్ యస్ ది 1-5-1952

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street Madras.



శాస్త్రి భవనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు శ్రీ ప్రకాశగారు మంగళవారం సాయంత్రం ఉపన్యసించారు (పడిజైపు చిత్రం) ఉపన్యాసానికి పూర్వం యు డి యఫ్ పాయకరావు శ్రీ ప్రకాశం పంతులు గారు గవర్నరు చిర్యలపట్ల తిమ అధిక్షేపణ తెలిపే నిమిత్తం సభనుండి నిష్క్రమించుటకు తాను నిర్ణయించుకున్నామని ప్రకటిస్తున్న దృశ్యం

రాజకీయ బాధితులకు భూములు

ముఖ్యమంత్రికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, మే 5: ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల కార్యవర్గ సమావేశము నిన్న సాయంత్రం "ఆంధ్ర రత్న భవనం"లో శ్రీ కొడాలి ఆంజనేయులుగారి అధ్యక్షతను జరిగింది. రాజకీయ బాధితులకు భూములు మంజూరుచేసే విషయంలో మద్రాసుప్రభుత్వమువారు యిటీవల జారీచేసిన ఉత్తర్వుమీద చర్చించి ఈ క్రిందితీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించారు:

"రాజకీయ బాధితులకు భూప్రదానం విషయంలో కొన్ని పత్రికలు కొందరు వ్యక్తులుచేస్తున్న అనవసర అక్రమాందోళన ఫలితంగా ప్రభుత్వం వారు ఆ విధానాన్ని పూర్తిగా నిలుపదలచేయ తలంచుచున్నట్లు యిటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సందర్భములలో అనేకమంది రాజకీయ బాధితులు విపరీతమైన వ్యయప్రయాసలకు లోనుకావడమే కాకుండా అసిపేసి వందలకు వారి గౌరవము సహగూడి భంగము కలిగినట్లు భావిస్తున్నారు యిప్పుడు విధారణలోనున్న దరఖాస్తులు శేషలం నిరుపేదలైన రాజకీయ బాధితులవని ప్రభుత్వం గమనించవలసి యున్నది."

ఈ విషయంలో ఆంధ్రకాంగ్రెసు సంఘము తగు చర్య తీసుకోవలెనని కూడ ఈ కార్యవర్గమువారు కోరుచున్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి గారికి, రెవెన్యూమంత్రి గారికిన్ని రాజకీయ బాధితుల భూప్రదానం విషయంలో ఆమూలాగ్రంగా సమీక్షించి ప్రభుత్వము ఈ సందర్భములో పరిస్థితి నిర్ణయం చేసేందులకు సహాయపడడానికి ఈ క్రిందివారిని ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితులపక్షాన రాయబారం పంపులకు నిర్ణయింప బడినది.

అధ్యక్షులు: శ్రీ కొడాలి ఆంజనేయులు, కార్యదర్శి: శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి, సభ్యులు బొమ్మశేషారెడ్డి, కలూరి సుబ్బారావు గారిలు

ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభను తెనాలిలో ఈ నెల 19 వ తేదీన ఉదయం 8 గంటలనుండి జరుపుటకు నిశ్చయింపబడినది.

తూర్పుకృష్ణాజిల్లా రాజకీయ బాధితుల సమావేశం

విజయవాడ, మే 5 ప్రస్తుత పరిస్థితులలోను, మద్రాసు ప్రభుత్వము వారి యిటీవలి ఉత్తర్వు పనుసరించి, రాజకీయబాధితుల స్థితిగతులను పాక్షికంగా చర్చించుటకు తూర్పు కృష్ణా జిల్లా రాజకీయ బాధితుల సమావేశం గుడివాడ గౌరుబుద్ధ హాస్టలువందు ఈనెల 17 వ తేదీ సాయంత్రము 3 గంటలకు జరుగుతుంది.



మాతిసంగా ఎన్నికైన అసెంబ్లీ స్పీకరు శ్రీ శివశణ్ముఖుంపిళ్లై, కౌన్సిల్ ఛైర్మన్ డా॥ చెరియన్ గార్లతో గవర్నరు శ్రీ ప్రకాశ్.

గవర్నర్ శ్రీప్రకాశ్ రాజ్యాంగ విరుద్ధంగా వర్తించారట

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంనుంచి నిష్క్రమణకు ముందు ప్రకాశంగారి ఆరోపణ

మద్రాసు, మే 6: మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు నిన్న సాయంత్రం శాసనసభల సంయుక్త సమావేశంలో ఉపన్యసించ ప్రారంభించేసరికి మంత్రివర్గ నిర్మాణంలో గవర్నరుగారి చర్యను అధిక్షేపిస్తూ యు డి ఎఫ్ పాయకరావు గారు టంగుటూరి ప్రకాశం పంతులు గారు 145 మంది శాసనసభ్యులు వెంటరాగా శాసన సభనుంచి నిర్గమించారు. బయటకు వెళ్ళిపోయేముందు ప్రకాశంగారు ఇల్లా చెప్పారు ఈ సభలో ప్రసంగించటానికి తాము వచ్చారు మద్రాసు ప్రభుత్వ అధినేతగా మీరు ఒక నామినేటెడ్ సభ్యుని నియమించడానికి మీకు హక్కు లేదు ఇది రాజ్యాంగానికి విరుద్ధం ప్రజలు ఎన్నికలలో ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మీరు వ్యవహరించారు ఎన్నికలైనప్పటి నుంచీ, అంతకుముందు ఇక్కడ వ్యవహారాలు ఏ విధంగా జరుగుతున్నదీ తమకు తెలియకపోవచ్చు కాంగ్రెసు పార్టీ బలం 151 దాని సంఖ్య 205 కు ఇప్పుడు పెరిగింది 151 నుంచి 205 వరకు బలం పెరగడానికి అవలంబించిన పద్ధతులేవి? ముఖ్యమంత్రి 15 మందిని మంత్రులంటూ నియమించారు వారిని జిల్లాలకు పంపించి ప్రచారం చేయించి తమ పార్టీలో కూడిగట్టుకు రాజకీయాలు యత్నించారు ప్రపంచ చరిత్రలో ఇట్టి దిక్కుమాలిన జరగలేదు దీనికి దే సామ్యం రాజ్యాంగాన్ని నుసరించి ప్రజలకు స్వేచ్ఛను సంపాదించడానికి మేము యత్నించేస్తున్నాం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి వ్యవహారాలు నడుపుతున్నారు ముఖ్యమంత్రి ప్రజలకు ప్రతినిధికి గాడు ప్రజలు తమ ప్రజాప్రతినిధుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు మీ దగ్గిర ఆయుధమున్నది ఎన్ను మామీ నేటు చేస్తారా చెయ్యరా అని బలవంతపెట్టి మీచేతి తమను మామీ నేటు చేయించుకున్నారు మెమోరియల్ హాలులో జరిగిన సమావేశ వివరాలను తమకు అంతకుముందు గానే నివేదించి వారు దాన్ని సుస్థిరపరచ వారు చెప్పినప్రకారం చేశారు వెలకటికి ఇంగండులో ఒక రాజుగారు న్యాయమూర్తు లందరినీ తన ఇష్ట ప్రకారం తీర్పు ఇస్తారా ఇవ్వరా అని బలవంతం చేశారు ప్రధాన న్యాయమూర్తి లార్డుకోక్ అనే ఆయన నేను పరాధీనులై పరిపక్షనూ మోకరించను న్యాయాన్ని, ధర్మాన్ని పాటించి అపరిమాత్యుని ప్రాణాలే పోకరిసాను అని ధిక్కరించి న్యాయాన్ని రక్షించ గల్గారు మేము పంపిన ఉత్తరం మీ దగ్గిర ఉండనే ఉన్నది మీరు దాన్ని సుస్థిరంచక ఈ పెద్దమనిషిని ముఖ్యమంత్రిగా నియమించి ఘోరాన్ని సమాధానం వ్రాసి పంపారు కాంగ్రెసు ఒక్కటే మెజారిటీ పార్టీఅనీ, యు డి ఎఫ్ అంతా ఒక పార్టీగా జరుగబట్టడానికి వీలులేదని తాము పెలవిచ్చారు"

"మేము వ్రాసిన ఉత్తరానికి మీరు చేసిన వ్యాఖ్యానం ఏ లాయరో, ఏ న్యాయవాదో మీకు సలహా ఇచ్చి ఉండాలి లేకపోతే 166 మంది కాంగ్రెస్ పార్టీగాదని మీరు చెప్పి సాహసించి ఉండేరు మీరు చెప్పిన అభిప్రాయాను పారంగా తీర్పాతి, వ్యవహారకాండ అంతా నడుపుకొని పోయారు ప్రజాప్రతినిధిగాని ముఖ్యమంత్రి యారు చేసిన ప్రసంగాన్ని తాము చదివడానికి ఇక్కడకు వచ్చాయ దానికిక్కడ స్థానంలేదు అందువల్ల అతిప్రసంగాన్ని చదవడానికి తిమకుహక్కులేదు మీరు ప్రసంగం చేస్తే చెయ్యవచ్చుగాక నేనిపరిస్థితుల్లన్నీ మీకు నివేదించవలసి వుంది ఇదంతాచెప్పాగూడా మీరు ప్రసంగం చేస్తానంటే మేము యీ సభలోంచి నిర్గమిస్తామనివివరి చేస్తున్నాను"

"ఈ రాష్ట్రంలో ఇంతవరకుజరుగుతున్న దేమి? ప్రజల స్వేచ్ఛకోసం పెద్దసంఘర్షణ జరుగుతోంది పెద్ద మంత్రివర్గాన్ని ప్రజలు పక్షరక్ష చేశారు. అధికారులు చెయ్యలేదు ప్రజల తీర్పువల్ల వాళ్లు తిప్పుకోవలసివచ్చింది వాళ్ళమీద పెద్దఅరోపణలు ఉన్నందున వాళ్ళను ప్రజలు ఓడించారు"

"ఇక్కడ వీరు మంత్రులు అయి ఎంతో కాలం కాలేదు అయితే ఏమి చేస్తున్నారు తమపార్టీలోకి శాసన సభ్యులను త్రిప్పుకోవడానికి యాత్రలు ప్రారంభించారు ఇద్దరుమంత్రులు ఒక స్వతంత్ర సభ్యునియింట విందారగించి, స్వతంత్రులు అందను సంపాదించారు అదీ గాక మీరు మైనారిటీని మెజారిటీగా మార్చవలసిందే హుకుముతో ఇక్కడకు పైనుంచి పంపబడ్డారు ఇదంతా రాజ్యాంగానికి వ్యతిరేకం ఈవిధంగా మీరు వ్యవహరించడానికి ఏ రాజ్యాంగమూ ఒప్పుకోదు అందువల్ల మేము ఈ సభనుంచి నిర్గమించడానికి నిర్ణయించాము"

ప్రేక్షకస్థానాలనుంచి ఒకరు నలభైండా చూపించి 'ప్రజాద్రోహి మాణిక్యవేలు నాయకర్' అనే నినాదం చెయ్యగా పోలీసులు అతన్ని పట్టుకు తీసుకుపోయారు అల్లా మరికొందరు చేరి 'రాజాజీ మైనారిటీ మంత్రివర్గం పోవాలి' అని శాసనసభా భవనం ఎదుట నినాదాలు చేశారు పోలీసులు వారిని గూడా చెదరగొట్టి పట్టుకు వెళ్ళారు బయట గోడ్లమీద కొందరు కమ్యూనిస్టులెండా చూపించి కేకలు వేయగా వారినీ తీసుకువెళ్ళారు

పోలిస్టుపార్టీవారు స్పీకరు ఎన్నికలో యు డి ఎఫ్ వారిని బలపరచినా సభనుంచి నిర్గమించడానికి అంగీకరించలేదు కౌన్సిల్ హాల్లోని ముగ్గురు మాత్రం బయటకు వెళ్లారు పూర్వం ప్రజాపార్టీ వారు కమతి వేంద్యాల రంగారావు, చిటూరి ఇంద్రయ్య, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారలు ప్రజాపార్టీ నాయకులతో బయటకు వెళ్ళక సభలోనే ఉండిపోయారు

గవర్నరుగారి ప్రసంగం చెయ్యడానికి పది నిముషాలు పట్టింది ప్రకాశంగారు దాదాపు పదినిముషాల్లో తమ ఆక్షేపణను తెలిపారు 5 గంటల 20 నిముషాలకు సభ ముగిసింది

ప్రభుత్వ చర్యకు యు డి ఎఫ్ నిరసన

మద్రాసు, మే7: టంగుటూరి ప్రకాశంపంతులు గారి అధ్యక్షతను నిన్న సాయంత్రం 6½ గం లకు రాజాజీప్రభుత్వం యు డి ఎఫ్ సమావేశం జరిగింది ప్రభుత్వం వారు జారీచేసిన శ్రీ జీ 144 సెక్షను ఫలితంగా శాసనసభలో జనతి కృతానికి రావడానికి తమకు ఎంతో ఇబ్బందికల్గిందని కొందరు శాసన సభ్యులు విచారించినటులు తెలుస్తోంది తమను పోలీసులు అడ్డుకొని, గుర్తు కార్డులు ఇవ్వకపోయినా, చూపించమని బలవంతం చేశారని కొందరు చెప్పారట ఒక పోలీసు తమను ఒక సార్జెంటు వద్దకు తీసుకుపోయారని మరొక శాసన సభ్యుడు నివేదించారట ఈ విషయమై కొంత చర్చ జరిగాక ఈ విధంగా సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు ప్రజలు ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులకు అసౌకర్యం కలగడం, అబద్ధపు ఆరోపణలను వాళ్లను ప్రచారంచేయకొని మద్రాసు పోలీసు కమిషనరు శ్రీ ప్రకాశ్ 144 సెక్షనుక్రింద జారీచేసిన విశేషాధికారాలను యు డి ఎఫ్ సభ్యులు గవర్నరు గారిని కలుసుకున్నారు ఆంధ్రశాసనసభా భవనంలోకి ఎం ఎల్ ఏలు రాకుండా అడ్డియు, నిర్దాక్షిణ్యంగా ప్రజలపై లాఠీలను ప్రయోగించియు, చాలా మందిని అరెస్టుచేసియు పోలీసు ప్రదర్శించిన కర్కశత్వాన్ని అవమానకర ప్రవర్తనాన్ని ఈ సభవారు మరీ మరీ గర్హిస్తున్నారు

అసెంబ్లీలో ఈ సందర్భంలో విచారం తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సమావేశంవారు తీర్మానించారు శాసనసభలో యు డి ఎఫ్ పాయకరావు ఎన్నుకోవడంలో ఇంకా ఏకాభిప్రాయంసభ్యులలో కుదిరనందువలన తమవని నిమిత్తం యు డి ఎఫ్ సమావేశం తిన తేదీ సాయంత్రం 5-30 గంటలకు వాయిదా వేయబడింది.

బహిరంగసభ

ఇవి రామస్వామి నాయకరుగారి అగ్యక్షతను ద్రవిడకిషనం, ప్రజా, కమ్యూనిస్టు, ఫార్వర్డుబ్లాక్, క్రిమికీటు లపార్టీల ఆధ్వర్యాన నిన్న రాత్రి ప్రభుత్వం జారీచేసిన 144 సెక్షను ఉల్లంఘించడానికి బహిరంగ సభజరిగింది

క్రియాయులు జాయకర్, పి జీవానందం, ముత్తురామలింగం తేవరు, ఎన్ గోవిందస్వామి ప్రభుత్వ వర్తనాన్ని, పోలీసుల చర్యలను విమర్శిస్తూ ప్రసంగించారు.

9 గురి అరెస్టు

నిన్న సాయంత్రం అల్లరులనిమిత్తం 9 గురిని పోలీసులు అరెస్టుచేసి, తిరువల్లవలి పెట్టారని తెలుస్తోంది.

హైద్రాబాదులో ఆంధ్రభవన నిర్మాణం

మంత్రి రంగారెడ్డిగారి ఉద్ఘాటన

వరంగల్, మే 6: "గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ వారి సందేశాలను, ఆశయాలను ఆదరణలో ఉంచడం (ప్రతిభారతీయుని కర్తవ్యం" అని కొండా వెంకటరంగారెడ్డిగారు గీసుకొండ గ్రామంలో గాంధీజీ విగ్రహావిష్కరణ గావిస్తూ ప్రజలనుద్దేశించి చెప్పారు.

నేటి ఉదయం అబ్కారీ, అటవీ శాఖామంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు ఇవటికి రాగా, అధికారులూ, అనధికారులూ, వారికి "బిరాన్ షాహ్" స్వాగతమిచ్చారు.

వరంగల్ జిల్లా కల్లుగీత పారిశ్రామిక సంఘంవారి 'అల్పాహార' విందులో పాల్గొన్న తర్వాత స్థానిక మహబూబియా పాఠశాల 'పేరంట్సు డే' ఉత్సవానికి అధ్యక్షతవహించి మాటలాడుతూ హైద్రాబాద్‌లో 'ఆంధ్రభవన నిర్మాణానికి, తొమ్మా మేయర్ హనుమంతరావుగారూ చేస్తున్న కృషినివివరించారు వరంగల్ పౌరులు విద్యాసంస్థలకు విరివిగా విరాళాలిచ్చి అవిద్యా నిర్మూలనకు తోడ్పడాలని ఉద్బోధించారు.

కృష్ణానదిలో విద్యార్థి దుర్మరణం

విజయవాడ, మే 6 పులిపాటి ఆంజనేయులు (18) స్కూలుఫైనలు తిరగతి విద్యార్థి 8 వ తేదీవాడు పి డబ్ల్యు డి వర్క్సుపు దగ్గరనున్న కృష్ణలేపులో ఈతకు వేస్తూ మునిగిపోయినాడు మరికొందరు స్నేహితులతో ఈతవేస్తూ అలసిపిడ్డుకు చేరడానికి ప్రయత్నించి నిమ్మళ్ళో అలిసిపోయి మునిగిపోయినాడు మరుసటి దినము శవమును పైకి తీయగలిగారు ప్రమాదవశాత్తు మునిగిపోయినట్లు నిర్ణయింపబడినది స్వ వి

కీ॥ శే॥ యన్, సాంబయ్యగారు

తిరుపతి, ఏప్రిల్ 30: ఈపట్టణ ప్రముఖులను యస్ సాంబయ్యగారు ఈ నెల 28 వ తేదీ ఉదయం 7 గంటలకు తమస్వగృహమున కాలధర్మం చెందారు

వీరు సుమారు పదహారు సంవత్సరములు విద్యాశాఖ యందు పనిచేశారు విరామ వేతనము పొందిన తరువాత హిందూ రెలిజియస్, యండోమెంటు బోర్డు ఇన్‌స్పెక్టరుగారు తిరుమలై తిరుపతి దేవస్థానము అధికారుల సూపరింటెండెంటుగాను ప్రశంసనీయమగు సేవ చేశారు

కమిషనరు శ్రీ ప్రా॥ కోడ్ 144 సెక్షనుక్రింద జారీచేసిన విశేషాధికారాలను యు డి ఎఫ్ సర్వసభ్య సమావేశంవారు గర్హిస్తున్నారు శాసనసభా భవనంలోకి ఎం ఎల్ ఏలు రాకుండా అడ్డియు, నిర్దాక్షిణ్యంగా ప్రజలపై లాఠీలను ప్రయోగించియు, చాలా మందిని అరెస్టుచేసియు పోలీసు ప్రదర్శించిన కర్కశత్వాన్ని అవమానకర ప్రవర్తనాన్ని ఈ సభవారు మరీ మరీ గర్హిస్తున్నారు

అసెంబ్లీలో ఈ సందర్భంలో విచారం తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సమావేశంవారుతీర్మానించారు శాసనసభలో యు డి ఎఫ్ పాయకరావు ఎన్నుకోవడంలో ఇంకా ఏకాభిప్రాయంసభ్యులలో కుదిరనందువలనతమవని నిమిత్తం యు డి ఎఫ్ సమావేశం తిన తేదీ సాయంత్రం 5-30 గంటలకు వాయిదా వేయబడింది.

క్రీడా రంగం

హైదరాబాద్ హాకీ

హైదరాబాదు, మే 6 హైదరాబాద్ స్టేట్ హాకీ అసోసియేషన్ వారు నేడిక్కడ లేబర్ ఎంటర్‌టేన్‌మెంటు టూర్నమెంటును ప్రారంభించారు ఈ వేళ ఆటలో డెక్కన్ ఏర్వేస్ 'ఏ' జట్టు పెహికల్ డిపో జట్టును ఓడించింది (6-0) ఏర్వేస్ జట్టులో వంకట స్వామి మూడు గోల్‌లనూ, ఖుర్షిద్ జయ వేలు రెండు గోల్‌లనూ చేశారు

ఈ వేళ డెక్కన్ ఏర్వేస్ 'బి' జట్టు గోడ్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు జట్టును ఓడించింది (7-0) ఏర్వేస్ జట్టులో అహమద్ ఖాన్ 5 గోల్‌లనూ, సుబాయ్ జగన్నాథరావులు రెండు గోల్‌లనూ చేశారు

హైదరాబాద్ ఫుట్‌బాల్

నేటి సాయంత్రం జంఖానాగ్రౌండ్స్‌లో జరిగిన అలిండియా కాలా సిటీ (సెవన్స్) ఫుట్‌బాల్ టూర్నమెంటులో డెక్కన్ ఏర్వేస్ 'ఏ' జట్టు లోలారం లైబ్రరీ కీడింగ్ రూమ్ జట్టులో డ్రా చేసింది (1-1) ఏర్వేస్ తిరుపుర పాయుడు ఒక గోలు చేయగా, లోలారంజట్టు తిరుపుర ఎల్లయ్య ఎదురుగోలు చేశాడు

90 గంటలు ఒకేపనిగా సైకిల్ తొక్కిన ప్రవీణుడు

మీరట్, మే 6 ఉత్తర ప్రదేశ్ సైకిల్ ఛాంపియన్ అబ్దుల్ అజీజ్ ఖాన్ 90 గంటల సేపు ఒకదిగిన సైకిలును తొక్కి, తన వెనకటి రికార్డును మించిపోయినాడు. ఇదివరకు అతని రికార్డు టైము 86 గంటలు

ఇతడు మే 2 వ తేదీ రాత్రి 8 గంటలకు బరేలీలో సైకిలు ఎక్కి, నేటి మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడ సైకిల్ దిగాడు

టి ఆర్ మహాలింగం వేణువు 50 గ్రామముల కార్యక్రమం హెల్త్యపేజీడ (గీతం) ఏకేషాలు గ్రామ పంచాయితీలు విద్య (ప్రవచనం) ప్రకటనలు దరణ వాతావరణం 7 తెలుగున వార్తలు 7.15 గ్రామముల కార్యక్రమం లోకనిలోకన (రూపకం) 7.30 రాష్ట్రాభివృద్ధి (కన్నడ ప్రవచనం) 7.45 మద్రాసు (ఎ) వరకు 8 కార్యక్రమ (తమిళ రూపకం) 8 15 మద్రాసు (ఎ) వరకు 9 30 శ్రోతల కోరిక పాటలు (రి) 10 తిరుప్పుగళ్

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వార్తలు 7.15 శాస్త్రీయ సంగీతం 7.45 సిందూ జాగీరదార్ 8 అంగ్లమున వార్తలు 8-15 సిలార్ 3 ఇ జానుకా 8 30 క్యాల్ దేశకర్ కృర్వన్ హుస్సేన్ 8-45 కజన్ సిందూ జాగీరదార్ 9 ఉర్దూలో వార్తలు

మ॥ 12 30 ఆనందహారి (రి) 12 50 మహారాష్ట్రమున వార్తలు 1 కార్యసంగీతం (రి) 1 10 కదంబం 1 30 అంగ్లమున వార్తలు 1 40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వార్తలు 6-10 సాయిత్ర (ప్రవచనం) 6 15 శాస్త్రీయ సంగీతం 6-45 గ్రామముల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామీణ సగటు వేషాలు (రూపకం) బృందగానం విశేషాలు మార్కెట్ దరణ వాతావరణం 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8 15 ముజఫేజ (ప్రవచనం) 8-30 పద్మినాథ్ (ప్రవచనం) 8-50 క్యాలిఫూపాకి కృర్వన్ హుస్సేన్ 9 అంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 మాయమబ్బుడు (నాటిక) రచన మునిమాణిక్యం నరసింహారావు 10 గీతాంజలి (రి).

రేడియో

మే 9 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7.15 మద్రాసు (రి) వరకు 7.30 మద్రాసు వరకు 8 అంగ్లమున వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) వరకు 1.30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 4 చిత్రవాణి (రి).

సా॥ 5 30 పి రమణయ్య: పొరంగి 5.50 అరిశా కృష్ణమూర్తి (గాత్రం) 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6.20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం హెల్త్యపేజీడ (గీతం) విశేషాలు గ్రామ పంచాయితీలు విద్య (ప్రవచనం) ప్రకటనలు దరణ వాతావరణం 7 తెలుగున వార్తలు 7 15 గ్రామముల కార్యక్రమం లోకనిలోకన (రూపకం) 7 30 వంగీతకచేరి (రూపకం) 7 45 వ్యక్తిగతమలో కాస్త్రీయ సమ (ప్రవచనం) 8 అవధూత కీర్తనలు 8-15 రాగం, తానం, పల్లవి: వాసా కృష్ణమూర్తి వీణ 8 అంగ్లమున వార్తలు 8-15 గానమంజరి (రి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతం 7-15 తమిళమున వార్తలు 7.30 పి. యస్. కోకిలర్ 8 అంగ్లమున వార్తలు.

మ॥ 12-30 ఎఫ్. ఎస్. కమల 1 మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1 40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2.10 హిందీ పాఠము (తమిళం) 2-30 పదగ్రహకృతులు 4 మద్రాసు (బి) వరకు 4 30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 వి. విజయలక్ష్మి 5 45 వి. సోమసుందరి (గాత్రం) 6 అంగ్లమున వార్తలు 6-10 సాయిత్ర (ప్రకటనలు వాతావరణం వాద్యాలు వా (అంగ్లం) 6-20 పెంగోట్టగంగాధరన్ (గాత్రం) 7 గీతమంజరి (రి) 7-15 తమిళమున వార్తలు 7-30 గానమంజరి (రి) 7-45 జంత్ర సమ్మేళనం (రి) 8 పంగారనాథ్ తాహూర్ 8-15 ఎ శ్రీకంఠయ్యర్ వీణ 9 అంగ్లమున వార్తలు నిత్య మతం (అంగ్ల ప్రవచనం) 9 30 మద్రాసు (బి) వరకు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరకు గీతమాలిక (రి) 1-30 అంగ్లమున వార్తలు 1-40 గానమంజరి (రి) 1-50 తెలుగున వార్తలు 2 వయోలిన్ విలయ విద్యాసంగీతం 2.10 హిందీపాఠము 2.30 మద్రాసు (ఎ) వరకు 4 ఎమ్. కె. రంగనాథంపిళ్లై వయోలిన్ 4-30 మద్రాసు (ఎ) వరకు

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు 6 30